28.4.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:17 విక్రయపు:రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

జిల్లారైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామనాయుడు జీవనదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

గ్లాసి ఫినిషింగ్ జెరాక్స్

ఇండియాలో ప్రప్రథమంగా నెల్లూరు టౌన్‌లో గ్లాసి ఫినిషింగ్ జెరాక్స్ ప్రవేశ పెట్టబడింది ఒక పర్యాయం స్వయంగా చూడండి.

శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్

కొన్నలగడ్డ వారి వీధి, నెల్లూరు.

ఐదు అధికారకేంద్రాలుగా తెలుగుదేశం!

తెలుగుదేశం పార్టీలో అధికార కేంద్రాలు పెరిగి పోవటంతో పరిపాలనలో గందరగోళ పరిస్థితి నెలకొంటుంది. గతంలో ఎన్టీరామారావుతో పాటు ఇద్దరల్లుళ్లు అధికార కేంద్రాలుగా వుండేవారు. లక్ష్మీపార్వతి ప్రవేశంతో మరో కొత్త అధికార కేంద్రానికి శ్రీకారం చుట్టబడింది. చెక్కలి సీటు గొడవతో ఎన్టీఆర్ మూడో కుమారుడు హరికృష్ణ రంగ ప్రవేశంతో మరో కొత్త అధికార కేంద్రం ఏర్పడింది. పంచేంద్రియాల్లాగా పార్టీలో నెలకొన్న ఈ అయిదు అధికార కేంద్రాలు ప్రభుత్వానికి, పరిపాలనకు కళ్లు, కళ్లు, ముక్కు, చెవి, నాలుకలాగా తయారయ్యాయి. ఎటొచ్చి వీటికి కేంద్ర స్థానమంటూ ఏదీ లేక పోవటంతో ఎవరి దారి వారిది అన్నట్లుంది. ఈ అధికార కేంద్రాల నుంచి ఆదేశాలు వస్తే అధికారుల గుంతలు గుభలంటున్నాయి. ఫలానా అధికారకేంద్రం నుంచి ఒక వ్యక్తి ఒక పైరవి చేయించుకుంటే దానికి కొంటరగా ప్రత్యర్థి మరో అధికార కేంద్రాన్ని ఆశ్రయించి సదరు పైరవీని రద్దు చేయిస్తున్నాడు. "బాబు గారి వద్ద నుంచి ఫోన్ వస్తే ట్రాన్స్‌ఫర్ చేశాను. ఈ లోగా అమ్మ గారి వద్ద నుంచి ఫోన్ ఆదేశాలు రావటంతో రద్దు చేయాల్సి వచ్చింది. అమ్మగారి అనుగ్రహానికి పోతే బాబుగారి ఆగ్రహానికి గురి కావల్సి వచ్చింది. అడకత్తెర్లో పోకచెక్కలాగా తయారైంది మా పరిస్థితి" అంటూ ఓ ఉన్నతాధికారి వ్యక్తం చేసిన ఆవేదన వెనుక అధికార కేంద్రాల పాత్రను మనం అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఉన్నతాధికారుల బదిలీ వెనుక కూడా ఈ అధికార కేంద్రాల ప్రభావం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఎన్టీఆర్ పెద్దల్లుడు ఇచ్చిన జాబితా చిన్నల్లుడి దెబ్బకు తారుమారవుతోంది. దీంతో పెద్దల్లుడ్ని ఆశ్రయించిన మంత్రులంతా ఒక్కొక్కరే ఎంచక్కా జారుకొని లక్ష్మీపార్వతి శరణువేడు తున్నారు. మరికొంత మంది ఊగిసలాటలో వున్నవారు హరికృష్ణ నాయకత్వం జిందాబాద్ అంటున్నారు. మంత్రిగారు స్వతంత్రించి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి దాదాపు కరువైంది.

అడకత్తెరలో ప్రభుత్వ అధికారులు

ఒక పైలు మీద సంతకం పెట్టే ముందు దాని పూర్వాపరాలు పరిశీలించి అది ఏ అధికార కేంద్రానికి సంబంధించిందో తెలుసుకొని గానీ సంతకం పెట్టటం లేదు. గతంలో సమాంతర అధికారకేంద్రాలుగా అల్లుళ్లు పెట్టిన అంగళ్లను దెబ్బ తీయటానికే ఎన్టీఆర్ కొత్త అధికార కేంద్రాలకు "ఊతం" ఇస్తున్నారని అంటున్నారు. హరికృష్ణ గొడవ లేకపోతే చెక్కలి నుంచి లక్ష్మీపార్వతి పోటిచేసి, గెలిస్తే మంత్రి అయివుండేది. అయితే ముద్దుల అర్ధాంగి "చిన్న" కోరికను తీర్చలేక పోయిన ఎన్టీఆర్ ఇప్పుడు పార్టీలో పార్వతికి పెద్ద పీట వేసి ఆ లోటును పూర్తిచేయాలన్న నిర్ణయానికి వచ్చారు. అలాగే రక్త సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవటం ఇష్టం లేక 'హరికృష్ణ'కు తెలుగు యువత పదవి ఇచ్చి జనంలోకి పదిలే ప్రయత్నంలో వున్నారు. దీంతో పార్టీ పై చంద్రబాబుకున్న పట్టును లక్ష్మీపార్వతి ద్వారా ఊడలేరకవచ్చు. అలాగే తెలుగు యువతను తానొక్కడినే ప్రతినిధి అంటూ ఇంత కాలం యువతను గుప్పెట్లో పెట్టుకున్న పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వర రావును నిస్సహాయునిగా చేయవచ్చని ఎన్టీఆర్ భావిస్తున్నారట.

సత్యదేవా ఆగ్రో ఫామ్స్

పొగతోట, నెల్లూరు
ఫోన్: 27654.
Fax: 0861-31848

(Incorporated under Companies Act, 1956. No. 01-19961/95-96)



తక్కువ పెట్టుబడితో అత్యధిక లాభాలనిచ్చే జొడిపి గొర్రెల పథకం



యూనిట్లు కొనుగోలు చేయండి

యూనిట్ ధర 3,300/-

1 యూనిట్‌కు 13 సంవత్సరములకు	85,359/-
50 యూనిట్లు 13 సంవత్సరములకు	42,67,950/-
100 యూనిట్లకు 13 సంవత్సరములకు	85,35,900/-

మీ పెట్టుబడికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వబడును.

మిగతా వివరములకు మా ఆఫీసు నందు సంప్రదించండి

ఏజెంట్లు కావలెను

మా కంపెనీలో యూనిట్ దారులను చేర్పించుటకు ఉత్సాహం, చురుకుదనం కలిగిన వారు ఏజంట్లుగా కావలెను. 200 మంది యూనిట్ దార్లను చేర్పించిన వారికి 1500/- నుండి రూ. 2000/- వరకు జీతం ఇవ్వబడును. ఈ స్కీం పూర్తి కాలంనకు అనగా 13 సంవత్సరములకు ఉద్యోగ భద్రత కల్పించబడును.

జి.జితేంద్రకుమార్ రెడ్డి
మేనేజింగ్ డైరక్టర్

బి. గంగాధరరెడ్డి
ఛైర్మన్

భువిలో అద్భుత సృష్టి - మా సత్యదేవా ఆగ్రో ఫామ్స్

Phone 27788

MODERN SCHOOL

Recognised by the Govt. of A.P.
SARASWATHI NAGAR, NELLORE - 524 002

INDIAN ECONOMY OPENED UP TO TAKE INDIAN INDUSTRY TO INTERNATIONAL STANDARDS

WE AT MODERN SCHOOL ARE VERY MODEST

OUR INDUSTRY IS ONLY TO TAKE OUR STUDENTS TO NATIONAL STANDARDS

CHOOSE MODERN SCHOOL FOR EXCELLENCE



ADMISSIONS COMMENCED

నిన్న వందల కోట్లకు అధిపతి; నేడు ఏమీ లేని బికారి!

షేర్ మార్కెట్‌లో వ్యక్తుల పతనం ఎంత శీఘ్రం?

వ్యాపార ప్రపంచం విచిత్రమైనది. అందులోనూ షేర్ మార్కెట్ మరీ చంచల స్వభావి. అది ఎలాగ ఎవర్ని అందల మెక్కిస్తుందో, ఎలాగ ఎవర్ని అధఃపాతాళానికి తోసేస్తుందో ఊహించడం ఎవరి తరమూ కాదు. రాత్రి పగటిలాగా వున్నవారు, తెల్లవారే సరికి బికారులుగా మారి పోతుంటారు; నిన్న పైకెత్తి తిరిగినవారు రేపటికి విమానాలలో ఎగురుతుంటారు. ఏది ఎప్పుడు జరుగుతుంది, ఎవరు ఎప్పుడే రూపంలో కన్పిస్తారో ఊహించడం దుర్లభం.

షేర్ మార్కెట్ అనుపానులు అవలోకనం చేసుకొన్న వ్యక్తులు, పారిశ్రామిక పత్రికలు అక్కర కల్పించే అవకాశాలను వదులు కోవడానికి ఇష్టపడరు. ఆ అయస్కాంత ఆకర్షణను నియంత్రించాలంటే మరొక పైన బడినా చలించని ప్రపంచాన్ని నిగ్రహం కావాలి. అది ఎందరికి సాధ్యం?

ఈరోజు దేశంలోని ఆస్థి ప్రధాన వ్యాపార పత్రికలలోనూ ప్రతీ పత్రికలలో దర్శనమిస్తున్న ఎం.ఎస్. ఘోష్ కంపెనీ అధినేత పవన్ సచ్‌దేవ ఆనిగ్రహం పాటించ లేకనే క్లైలు పాల్జారు; వ్యాపార సువర్ణజీవితం పాడు చేసుకున్నాడు. దురాశ దుఃఖమునకు చేటు అన్న సూక్తికి ప్రత్యక్ష నిదర్శనం పవన్ సచ్‌దేవ.

రెండు నెలల క్రితం వరకు ఆయన చాలా విజయవంతమైన పారిశ్రామికవేత్త. తండ్రి బాట చెప్పుల కంపెనీకి బూట్లు సరఫరా చేసేవారు. దానితో సంతృప్తి చెందలేక తాను స్వంతంగా 1979లో ఒక కంపెనీ ప్రారంభించి చెప్పుల తయారీకి దిగాడు. ఎదిగిన ఆ కంపెనీ బర్మూడా రెండు కోట్లు తాకింది. ఆ తర్వాత నాలుగేళ్లకు మరొక్కటి కోట్లకు పెరిగింది. ఆ తర్వాత నరిగ్గా రెండేళ్లలో టర్నోవర్ నాలుగురెట్లు


పవన్ సచ్‌దేవ, రాజన్ పిళ్లై విచిత్రజీవితాలు!

పెరిగి-120 కోట్లకు చేరుకున్నది. అయి విదికి కార్లు, విలాసవంతమైన జీవితం, అద్భుత పారిశ్రామిక విజయాలతో సుఖంగా వుండినారు. ఆ దశలో దురాశ ఆవహించింది.

చిన్న తనం నుంచి సచ్‌దేవలో ఒక కోరిక వుండేదట- ఢిల్లీలోని ఓబ్రాయ్ అంత హోటల్ స్వంతం చేసుకోవాలని. ఆఆశ నెరవేర్చు కోవడానికి పూనుకున్నాడు. అదృష్టం కలిసి వచ్చి హుడ్కో ప్రకటించిన పెద్ద హోటల్ ప్రాజెక్టుకు టెండర్ వేసి పాధించారు. దినికి 456 కోట్లు కావాలి. అంతటితో తృప్తి పడలేదు. నూలు తయారీ పరిశ్రమ ఒకటి పెట్టాలను కున్నాడు. దానికి మరొక 3,4 వందల కోట్లు కావాలి. నిజానికి ఈ విధులు సేకరించడం అతనికి పెద్ద కష్టం కాదు. బ్యాంకులలో మంచి పరపతి వుంది. కానీ ఆత్యాశకు పోయాడు. బ్యాంకులలో తీసుకుంటే వడ్డీ కట్టవలసి వుంటుందనే వుద్దేశ్యంతో తెరగా దొరికి పబ్లిక్ మనీ సంపాదించాలను కున్నాడు. అక్కడా దురాశే. షేర్ ధరను సాధారణ ప్రీమియంతో విడుదల చేసి వుంటే పేచీ వుండేది కాదు. కానీ తక్కిటి తక్కువతో ఎక్కువ సొమ్ము సేకరించాలని 188 రూపాయల ప్రీమియం నిర్ణయింప జేశాడు. ఒకేసారి ఇంచుమించు 700 కోట్లు సంపాదించాలని ప్రయత్నించారు.

ఎప్పుడైతే ఆశ పెరిగి, దురాశగా మారిందో దాన్ని నెరవేర్చు కోవడానికి తప్పుడు పనులు చేయక తప్పలేదు. అధిక ప్రీమియం సమంజసమేనని నిరూపించడానికి మార్కెట్‌లో తన షేర్లను తానే కొని రేటు పెంచడం ప్రారంభించాడు. 1993 లో ఆయన కంపెనీ షేరు ధర కేవలం 60 రూపాయలు. 94 సంవత్సరంలో క్రమ క్రమంగా దాన్ని రు.350 లకు పెంచారు. ఇష్యూ విడుదల కావడానికి ఇరవై రోజుల ముందునాటికి రు.550లు చేశారు.

మార్కెట్‌లో రు.550 లు వున్న షేరు, చీప్‌గా రు.200లకే పబ్లిక్ ఇష్యూద్వారా లభించే భోగస్ దన్ను ప్రచారంతో జనాన్ని మభ్యపెట్టి, ఒకేసారి 700 కోట్లు ఎవరుపోవాలన్నది ఆయన కొని రేట్లు పెంచి, ప్రజలను మభ్య పెట్టాలి. వారి ఆదృష్టం బాగుంది. దురదృష్టవశాత్తు కాలం కలిసి రాలేదు.



దురాశకు పోయి డైలు పైలైన పవన్ సచ్‌దేవ

దుస్సంకల్పం. ఇటువంటి దుష్ట పనులు నవి వరకు చాలా మంది చేశారు. ఎన్ని కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు ముందుగా ఒక పథకం ప్రకారం తమ షేరును తామే

తన రెట్ల ప్రచారం కోసం ఆయన దినికి విడుదల చేసిన ప్రకటన ఇన్వెస్టర్లను మభ్యపెట్టేదిగా వుంది

కాపి 8 పేజీలో

ఎవరి నిర్ణయము?

ఎవరు నిర్ణయించారు నేను పుగవానిగా పుట్టాలని; భారతదేశంలో అంధ్రదేశంలో, నెల్లూరు జిల్లాలో రైతు కుటుంబంలో పుట్టాలని.
ఏ వ్యక్తి, శక్తి నిర్ణయమిది? ఏ బ్రహ్మ తీర్మానమిది? నై విలాసం పూర్తిగా వ్రాసి పంపిన తత్తరం వలె ఎవరు నన్ను పోస్టు చేశారు. ఎక్కడ నుంచి? నా తల్లి తండ్రులకు పుట్టానని అందరికీ తెలుసు, కాని యీ నిర్ణయము వారిది కాదు. నా ముందు పుట్టిన నలుగురు అక్కల వలె. నేమో అడదానిగా పుట్టి వుండవచ్చును. ఇకపూగా పుట్టినా పెద్ద భవిష్యత్తులో పుట్టిన వ్యక్తినే అయినానే. ఆ నిర్ణయం చేయడానికి నాకు తగులేదు. ఈ తర్వాత తల్లిదండ్రులకు. నాకు ఎటి నుంచమీ లేదు. ఇండియాలోనే కాక, బంగాళీలో పుట్టి వుండవచ్చు గదా, అమెరికాలో, ముస్లిం దేశాలలో, ఫ్రెంచ్, జపానులలో పుట్టి వుండవచ్చు. ఎవరు చూస్తారు పట్టి నేను అని పడవను ఈ లేవులో బంగరు తెలుంచారు? నేను విశాలాంగునిగా జన్మించి వుండవచ్చు! అట్టి ప్రమాదం లేక సరాలాగాలు చక్కగానే అమరాయి గదా! బాల్యారిష్టాలు లేక బాగానే పెరిగాను. బీదరికం కాని, కొంత వసతులలోనే. మనినాను. ఎవరు బాధ్యత వహించని నిర్ణయమా? పూర్వ జన్మ ఉన్నదను వారు నా పూర్వ జన్మ కార్య ఫలితమంటారు. పూర్వజన్మ లేదను వారు ఏమంటారో? జీవ శాస్త్ర నిపుణులు ఏమంటారో? కారణం లేని సంఘటన అంటారేమో! తర్కించడానికి వీలులేని సిద్ధాంతమా, రాద్ధాంతమా? నరే కారణ రహితమైన వాస్తవమైతే ఎందుకు, నాకు ఇంత అభిమానమా? నా దేశం, నా భాష, నా మతమని అకారణ సంబంధాలకు ఇంత అభిమానమా? ప్రాణాలు ధారపోని దేశ విముక్తి అంటారే, విశ్వభావ లలోని తెలుగు లెస్స అంటామే, అగ్రకులాల వారమని అనాది మా నంస్కారాలని బడాయిలు కొట్టడమే, ఈ అభిమానాలు, ప్రశంసలు అనాచిత్యాలా? తప్పు త్రోవలో మీరించే మాయా పరిణామాలా? తప్పు గూరు చేరిన, కాంతి మీగులా? తాత్కాలిక అవేశమా, తన్మాదమా? తర్కించరాని విషయమే తర్కించాను క్షమించండి.

బెజవాడ గోపాలరెడ్డి

షేరు హోల్డర్లకు యూనిట్ ట్రస్టు కుచ్చు టోపీ!

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా నుంచి 1964 సంవత్సరం నుండి ఇప్పటి వరకు అనేక స్కీంలు ప్రవేశ పెట్టి 55 వేల కోట్లు వసూలు చేసింది.

యూనిట్ 64, లాభదేవిలే 25 వేల కోట్ల వరకున్నాయి. ఈ స్కీం మొదే 16 శాతం పెట్టుబడి దారులకు అప్రమేయేషన్ వచ్చింది. మిగతా స్కీంలు కొన్నవారు నష్టపోయారు. 1992 లో మాస్టర్ గెయిన్ స్కీంకు ప్రజలు 4 వేలు కోట్లు పెట్టుబడి పెట్టారు. ఈ మూడు సంవత్సరాల్లో 10 పైసలు వడ్డీ మాత్రమే వచ్చి పెట్టుబడి దారుడు విస్తుపోయాలే చేసింది. 1991 లో విడుదల చేసిన మాస్టర్ ప్లస్ పెట్టుబడులు వెయ్యి కోట్లు. యు.టి.ఐ. ఏదో కొత్త పేరు పెట్టి ప్రజల నుండి వేల కోట్లు వసూలు చేస్తుంది. మార్కెట్లో షేర్ల విలువ తెలుసు కోకుండా పెట్టుబడి పెట్టి ప్రజలు మోస పోతున్నారు. దేశ వ్యాప్తంగా యూనిట్‌కి వున్న 90 వేల మంది ఏజంట్లు దరఖాస్తు దారులను వాళ్ల కమీషన్ కోసం అర చేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మోసపోవడానికి వాళ్ళు ఇంకా రుబ్బులు రాలేదంటే ఎంత బాగా పనిచేస్తుందో అర్థమవుతుంది. విశ్వ రిజిస్టార్లు లాయర్ నోటీసులు, రిజిస్టర్ జాబులకు లొంగే ఘటాలు కాదు. 95 మార్చిలో మాస్టర్ గెయిన్ పథకానికి బుక్ క్లోజర్ ఇచ్చారు. అభ్యంతరాల వల్ల వేనకకు తిప్పిన షేర్ల మొత్తం 800 కోట్ల వరకున్నాయి. మాస్టర్ గెయిన్ సర్టిఫికేట్లు బదిలీల్లో విపరీతంగా ఆలస్య మవుతున్న కారణంగా ఏప్రిల్ 26 నుంచి మాస్టర్ గెయిన్ - 92 వ్యాపారాలను చాంబాయి స్టాక్ మార్కెట్‌లో నిలిపేశారు. ఇంతగా పెట్టుబడిదారులకు ఇబ్బంది పెడుతూనే యూనిట్ కొత్త పేర్లతో వెల వెలా మళ్లీ పబ్లిక్ ఇష్యూలు విడుదల చేస్తూంది. ఏప్రిల్ 4 తేదీ 'పైమ తక్షిటి ఫండ్' స్కీం వచ్చింది. అయితే ఈ స్కీం తన లక్ష్యం 100 కోట్లు వసూళ్ళ గాను 20 కోట్లు వచ్చింది. ఈ మొత్తాన్ని మే 2 తేదీలోగా వసూలు చేయకుంటే ఈ స్కీం రద్దవుతుంది. కాని కంపెనీ పేరు ప్రభ్యాతుల కోసం ఎదో ఒక గోల్‌మాల్ చేయను నిర్వాహకులు. పథకాలు సిద్ధం చేసుకొని వుంటారు.

డాక్టర్ దుర్గాప్రసాద్

రూపాయలకు కొని నెలఖారుకు 425 రూపాయలకు చాలా మంది అమ్మేశారు. దినివల్ల యూనిట్‌లో పెట్టుబడి పెట్టిన వారు 15 కోట్లు నష్ట పోయారు. ఇంకో విచిత్ర మేమిటంటే ఈ ఇల్కో పేరే ఏప్రిల్ మొదటి వారంలో 500 రూపాయలకు యూనిట్ కొనడం మొదలు పెట్టింది. ప్రజల సొమ్ముకు జవాబుదారిగా వుండాల్సిన యూనిట్ చేయాల్సిన పని కాదిది.

పెట్టుబడి దారులకు యూనిట్ చేసే సేవలు ఇబ్బందిని నష్టాన్ని తెచ్చి పెట్టుతున్నాయి. 93 నవంబరులో మాస్టర్ షేర్లు యూనిట్‌కి అమ్మిన

(కాపి 8 పేజీలో)

కుటుంబ పాలన

తెలుగుదేశం పార్టీలో జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఆందోళన కల్గుతుంది; విచారం వ్యక్తం చేయవలసి వస్తుంది. పెళ్ళి శాసన సభ ఉప ఎన్నిక చాలా చిన్న విషయం. కాని అది ఆ పార్టీలో, ఆ పార్టీ అధినేత కుటుంబంలో పెను రాజకీయ తుఫాన్ రేపింది. దాని ప్రభావం మొత్తం రాష్ట్ర రాజకీయాల పై ప్రసరించింది; ప్రభుత్వ నిర్వాహణను స్తంభింప జేసింది. నెల రోజుల పాటు ఎరు కోట్ల ఆంధ్రులకు ఇదే జీవన్మరణ సమస్య అన్నట్లు ఎక్కడకు వెళ్లినా ఇదే చర్చ; ఇదే రచ్చ. దినపత్రికలు, స్పెషల్ ఎడిషన్లు, ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రచురించి పండగ చేసుకున్నాయి. సెక్రెటేరియట్‌లో ఒక్క పైలు కదలలేదు. మంత్రులు ఆటా, జటా చెరి కాలు గాలిన పిల్లులవలె పరుగులు పెట్టారు. ఎమ్మెల్యేలు ఎటువుంచు ఏమి చేయియోనని తల్లడిల్లి పోయారు. పరిక్షిప్త సవాళ్లు, లక్ష్మీపార్వతి ముది ముది దీర్ఘాలు; ఎన్టీఆర్ మొకపోతు గాంభీర్యపు ప్రకటనలతో జనానికి వెనెత్తించారు.

అపూర్వము, అనూహ్యము, అనితర సాధ్యమైన ప్రజాదరణతో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ, దాని అధినేత ప్రవర్తించవలసిన తీరు ఇదేనా? వారి నుంచి ప్రజలు ఆశించింది ఇంతేనా? రాజకీయాన్ని కుటుంబానికి, ప్రభుత్వాన్ని అంతఃపురానికి పరిమితం చేసి పరిపాలించడానికి ఎవరిచ్చారీ అధికారం? ఒకే కుటుంబం నుంచి పలువురు సభ్యులు రాజకీయాలలో మనుగడ సాగించడం మనకేమీ కొత్త కాదు. కాని ఆ నలుగురు సభ్యులే సర్వస్వం అన్న రీతిలో ప్రవర్తించడం ఇప్పుడే చూస్తున్నాము. తన కుమార్తెను రాజకీయాలలోకి ప్రవేశ పెట్టినప్పటికి జవహర్లాల్ నెహ్రూ ఎప్పుడూ తన కుటుంబ అవసరాల కోసం పార్టీని, ప్రభుత్వ విధానాలను ఫణంగా పెట్టలేదు. ఆయనలో ఆ బలహీనత వుంటి వుంటే ఫిరోజ్ గాంధీ దూరమై వుండే వారు కాదు. ఇల్లురు కోరినట్లు ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు మారిపోయి వుండేవి. తాను పదవిలో వున్నంత కాలం తన కుమారులను తనకు సహాయకారులుగా వారుకున్నారే తప్ప, స్వర్గీయ ఇందిరమ్మ, వారినెప్పుడూ ప్రభుత్వ పదవులలో నియమించ లేదు. ఆమెది కుటుంబ పాలనని, అను వంశిక పాలనని కాకిగోల చేసిన ప్రతిపక్షాలు ఎన్టీఆర్ విషయంలో నోరు మెదపక పోవడం విచారకరం. ఒక పార్టీ అధినేత కుటుంబ సభ్యులైనంత మాత్రాన రాజకీయాలలోకి రావడానికి ఎవర్నీ అభ్యంతర పెట్టలేము. కాని వారు తమ వ్యక్తిగత చలుకుబడి, ప్రవర్తనతో ప్రజల ఆదరణ పొందాలే తప్ప, కేవలం తమ బంధుత్వాలనుపయోగించి ప్రజల పై పెత్తనం చేయడలిస్తే అది ప్యూడలిజం అవుతుందే తప్ప ప్రజాస్వామ్యం కానేకాదు; ప్రజలు క్షమించరు.

ఎన్టీఆర్‌ను గద్దె నెక్కించింది తెలుగుదేశం పార్టీకి అంత దోష మెజారిటి సంతరించి పెట్టింది తమలో తాము తన్నుక చావమని కాదు; తమ కుటుంబ సభ్యుల అలుకలు తీర్చి, అగ్రహాలు ఉపశమింప జేయమనీ కాదు; సక్రమమైన విధానాలతో, సతీ లతో పరిపాలన చేయమని! అంతఃకలహాలతో జుట్టు జుట్టు పట్టుకొని భ్రష్టు పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని తిరస్కరించి, తెలుగుదేశాన్ని గద్దెనెక్కిస్తే వీరు అంతఃపుర కీచులాటలతో రభస సృష్టించడం ప్రజల అభీష్టాన్ని అపహాస్యం పాల్జేయడమే అవుతుంది.

అధికారంలోకి వచ్చిన వడు నెలలలోనే అంతా అయి పోయిందన్న అపభ్యాతి నార్జించారు ఎన్టి రామారావు గారు. మండల, మునిసిపల్ ఎన్నికలలోనే ప్రజల అయిష్టతను చవిచూశారు. ప్రజల అయిష్టత ఆనూహ్యంగా మారకముందే ఆయన తన ప్రవర్తనను మార్చు కోవడం చాలా అవసరం. తన పార్టీలో, ప్రభుత్వంలో ఆయన ఇప్పటికే ఇద్దరు అల్లుళ్లను పై స్థానాన వుంచారు. అది చాలదన్నట్లు తన సొంత సతీమణిని, పెద్ద కుమార్తిని, చిన్న మనుమడ్ని, ముద్దుల మునిమనుమడ్ని సైతం పెత్తందారులుగా చేయ సంకల్పిస్తే ఆయన జీవితంలో మర్చిపోలేని గుణపాఠం ఎదుర్కోవలసి వుంటుంది. ఏ అర్హత వున్నదని ఆయన లక్ష్మీపార్వతిని ప్రజల ముందుకు తెస్తున్నారు? తను ప్రగాఢంగా ప్రేమించే ప్రేయసి కావడం ప్రజల పై పెత్తనానికి లైసెన్స్ పొందినట్లా? వ్యక్తిగత బలహీనతలకు అంత పవిత్రతా యుతమైన పదవిని, అపూర్వమైన ప్రజాదరణను ఫణంగా పెట్టడం మతిపరాదం!

ఇప్పటికైనా ఆయన తన ప్రవర్తన మార్చుకోవాలి; విజ్ఞత సంతరించుకోవాలి; ఒక కుటుంబ పెద్దగా కాక, ఒక రాష్ట్రాధినేతగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఆయనలో ఆ మార్పు రానంటే ప్రజలే తమ నిర్ణయం మార్చుకుంటారు. దానికి పెద్ద వ్యవధి కూడా లేదు.

జిమ్మీరైతు

అశ్లీలం పై నెల్లూరు నారీమణులు యుద్ధమించాలి!

స్టీలు లేని వాణిజ్య ప్రకటనలు, టివిల్లో, సినిమాల్లో పత్రికల్లో అసలు కనపడడమే లేదు. వినియోగదారుడిని ఆకర్షించను ఉత్పత్తిదారులకు స్త్రీ సాధనమా? ఈ ప్రకటనల్లో స్త్రీని అర్ధ నగ్నంగా చూపిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. ఈ విషయాన్ని పట్టించుకొని తగిన చర్యలు తీసుకొనే దమ్ము ప్రభుత్వానికి లేకుండా పోయింది. ఇటీవల బొస్‌లో బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శిస్తున్న కొన్ని సినిమా వాల్‌పోస్టర్లు స్త్రీలను రోడ్డు పై నడవ కుండా చేస్తున్నాయి. రైల్వే స్టేషన్, బస్టాండ్స్, బుక్ స్టాల్స్‌లో కూడా అసభ్యకరమైన పుస్తకాలు అమ్ముతున్నా పట్టించు కొనే వారే లేరు. ఇవి యువతను ఎంత పెడత్రోవ పట్టిస్తున్నాయో ప్రత్యేకంగా చెప్పుక్కర్లేదు. ప్రభుత్వం ఈ విషయాలను సీరియస్‌గా పట్టించుకోవాలి. లేకుంటే సారా వుద్యమం చెపట్టి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన సింహపురి మహిళలు మరో వుద్యమంగా అశ్లీల వ్యతిరేక వుద్యమం చెపడితే బాగుంటుంది.

నెల్లూరు -కె. అరుణ

కోర్టుల ఆవరణలో కక్షిదారులకు వసతి!

ఈ రోజుల్లో ఎయిర్ పోర్ట్‌లో, రైల్వే స్టేషన్లలో, బస్టాండుల్లో, అంతెందుకు ఏ ఆఫీసుకు పోయినా, వచ్చిన వారు వేచి వుండేందుకు అన్ని వసతులతో వైయిటింగ్ హాళ్లు కల్పించ బడ్డాయి. కాని కోర్టుల్లో న్యాయాధిపతులు, న్యాయవాదులు, వుద్యోగులకు మాత్రమే వెయిటింగ్ రూంలు వున్నాయి. ఎంతో న్యాయ ప్రయాసల కోర్చి కోర్టులకు న్యాయం కొరకు వచ్చే వారికి వేచి యుండే వసతి లేదు. న్యాయస్థానాలు సరవ డానికి న్యాయవాదులు సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు కారణభూతులైన కక్షిదారులను మాత్రం ఎందనక వానినక చెట్ల క్రింద పడిగాపులు పడే బాధ వర్ణనాతీతం. వారికి కూడా తగు వసతి కల్పించాలి.

గూడూరు -పి.వి. ప్రభాకర రావు

జనవాణి

మాటి మాటికి కులం మారుతుందా?

వివిధ శాఖల్లో భారీల భర్తీతో పాటు, పోటి పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వం కుల సర్టిఫికేటు పొందే విషయంలో లేని పోని ఆంక్షలు విధిస్తోంది. పరీక్షలను పాయే విద్యార్థి ప్రతిసారి మళ్లీ కులం సర్టిఫికేటు పరచాలి. మాటి మాటికి ఏ వ్యక్తి కులమైనా మారుతుందా? ఎంప్లాయిమెంట్, ఐ.ఏ.ఎస్, రైల్వే పాసుల్లా కులం సర్టిఫికేటును రెన్యూవల్ చేసు కోవాలనరం బాగోలేదు. సర్టిఫికేట్ కోసం ఎమ్మార్వో ఆఫీసుకు వెళితే అక్కడి వుద్యోగులను ఒప్పించ వంతకం పెట్టించను పడే రిస్క్, అంతా ఇంతా కాదు ఒక వ్యక్తికి ఒకసారిచ్చిన సర్టిఫికేట్‌లోని కులం ఆ వ్యక్తి జీవితాంతం మారదన్న విషయం ప్రభుత్వ అధికారులు గమనించని విషయమా? ఈ విధానం మార్చితే బయగు వర్గాలను తెప్పల నుంచి తప్పించిన వారవుతారు.

ఆత్మకూరు -కె.హరినారాయణ

టి.టి.సి. ధరభాస్తు గడువు పెంచాలి!

టీచర్ ట్రెయినింగ్ ప్రవేశ పరీక్షకు దరభాస్తు రాబట్టి చేసు కోమనేందును గడువు పెంచాలి. ఈ ప్రకటన

(కొరకు 10 పేజీలో)



జిమ్మీరైతు
27.4.1945
పెజీలు : 4 వెల : 0-1-6

నెల్లూరు ముచ్చట్లు

బొగ్గు - కొబ్బె

నెల్లూరు టవున్‌లో కొబ్బె బొగ్గుకు కరువుగా వుంది చాలదం లేదు. బొగ్గు సప్లయి మరీ తక్కువగా వుంది. హోల్‌సేల్ డీలర్లే బొగ్గును ముద్రాసుకు సప్లయి చేస్తుంటే యిక అనుకోవల సిందేమున్నది? అసలు పంచాయితీ కూప్పుల్లో బొగ్గు గాల్చి ముద్రాసు యెగుమతికి పోతున్నది. అసలు నెల్లూరులో అమ్మే బొగ్గు జూస్తే రెండు వంతులు బొగ్గు పొడిన్నే. ఒక వంతు బొగ్గులు ఉన్నవి. ఈ సాయంత్రం ఒక రహస్యం వినవచ్చింది. టవునులో ఒక ఆసామి వద్ద రు 800 లకు బొగ్గుపొడి కొన్నారట బొగ్గులలో కలపటానికి. అందికాదర్థాల్ పిత్తల్ కా దర్‌వాజా" గా వున్నది యీ కథ జూస్తుంటే. అధికార్లు యీ మాయమర్మాలు గమనించి టవున్ సప్లయి విషయంలో జాగ్రత్త పరుచురు గాక!

అవీ - ఇవి

కలిగిరి రిజర్వాయర్ క్రింద రెండో కారు సీళ్ల లేక దెబ్బ తింటున్నది.

చేపలు 23 వెలకు యాలం పోరు.

చేపలు ఏమన్నా నీళ్లు త్రాగుతున్నవా? పాంబశివా! మహాప్రభో! చాపలు నీళ్లు త్రాగితే అల్లారి గున్నా లభించాలనే? ఆ భుర్మ వున్నట్లు లేదంటారు ఒక అధికారి. యీ కథమేటి కలెక్టరు గారు విచారించ వలెను.

***

ఆరు మాసాల నాడు గోధుమ రవ్వ వచ్చి తుప్పు పట్టి పోతున్నది: యింత వరకు ధర తాడు తెగలేదట.

***

నరశింహ పురంలో వుండే ఆకుల వారి సత్రం రిపేరులకు, తిరుణాళ్ల భర్చులకు సహాయ మర్థిస్తున్నారు. మరియూ యీ భారాన్ని యింకెవరన్నా నెత్తిన బెట్టుకొంటే సంతోషిస్తామనీ గూడా ధర్మకర్తలంటున్నారు.

-విమర్శకుడు

50 ఏళ్ల క్రితం ఈ వారం

సరకు సరియైనది లేనప్పుడు ప్రకటించడం అనవసరం

మరల పేపరులో ప్రకటించామంటే నవ్యవానలను, వింత ప్రాపనుల కొత్త రకాలు వచ్చినవి అన్న మాట! కాబట్టి మరల ఒక మారు దయచేయండి.

ట్రంకురోడ్డు, భారతిమార్టు, నెల్లూరు

N.B. సరకు కావలసినంత దొరకడం దుర్లభం కాబట్టి అందరకు సమంగా పంపకం జరుగు లాగున ప్రతివారు వీలైనంత తక్కువగా కొనమని మనవి.

నాటకాల పురాణం

తనంయూరి తపసిని సింహపురీమ తల్లి గుర్తించి గౌరవించి, సన్మానించింది. తన సుతుల విద్య పెంపును రాణింప జేసింది. దీనికి తార్కాణం పురమందిరంలో నెల్లూరు మ్యూజిక్ అకాడమీ యాజమాన్యాన

కొరకు 8 పేజీలో

తొలి సమావేశంలోనే శుభశకునం!

25 తేది జరిగిన మునిసిపల్ తొలి సమావేశంలోని ఛైర్మన్‌గా ఆనం విజేకానంద రెడ్డి తన పట్టు నిలుపు కొన్నారు. సివిఎం కౌన్సిలర్లు ఉన్నం బసవయ్య, మాదాల వెంకటేశ్వర్లు స్వతంత్రులు సందాని బాషా ఎక్కు పెట్టిన విమర్శనాస్త్రాలను తనదైన

ప్రతిపక్షాలకు పట్టు చిక్కనీయలేదు

బాణిలో ఎమర్కొని విజయంగా నిల్చారు. ఒకానొక సమయంలో కౌన్సిల్‌లో వుద్రిక్త వాతావరణం నెలకొన్నా విజేకా సహనం కోల్పోక సంయమనంగా సమాధాన మిచ్చారు. కౌన్సిలర్‌గా, వైస్ ఛైర్మన్‌గా ఇంతకు ముందు పనిచేసిన అనుభవం విజేకా విజయ రహస్యమేమో! కౌన్సిల్‌లోని సభ్యుల్లో ఎక్కువ మంది కొత్త వారు కావడంతో ప్రవేశ పెట్టిన 121 తీర్మానాల్లో 20 తీర్మానాల పై కూడా రసవత్తర చర్చ జరగలేదు. పాత కాపులు ఉన్నం బసవయ్య, శ్రీమన్నారాయణ, సందాని బాషా, ఈటుకూరు లక్ష్మయ్య, లక్ష్మీకుమారిలకు పాత అనుభవం పనికొచ్చింది. కొత్త

కౌన్సిల్‌లో అందగాడు!

* మునిసిపల్ కౌన్సిల్‌లో అందరి కంటే తానే అందగాడినని ఛైర్మన్ విజేకానంద రెడ్డి చెప్పుకొన్నారు. కౌన్సిల్‌లో చర్చ జరుగుతుండగా పలు అంశాల పై సివిఎం, కౌన్సిలర్ ఉన్నం బసవయ్య ప్రశ్నలు గుప్పిస్తూ సమాధానాల కోసం మునిసిపల్ కమిషనర్ వైపు, పత్రికల వారి వైపు చూడ సాగారు. అధ్యక్ష స్థానంలో వున్న విజేకాను ఈ చర్య చిన్న బుచ్చినట్లుంది. వెంటనే బసవయ్య గారు... కౌన్సిల్‌లో ఆడుగుల అందగాడ్ని మీ కళ్లను నేను కనపడడం లేదా? నన్ను అడగండి సమాధానాలు చెబుతానన్నారు.

వారిలో భానుశ్రీ, కనకయ్య, సుబ్బారావు మేలనిపించారు. ఏది ఏమైనా కొన్ని లర్లు మౌన ప్రేక్షకుల్లా కాకుండా సివిఎం పక్ష నాయకుడు మాదాల వెంకటేశ్వర్లులా తయారై వస్తే సమావేశాలు రంజుగా జరుగు తాయనడంలో సందేహం లేదు.

కౌన్సిల్ ప్రజారోగ్య శాఖకు సంబంధించి కేటాయించిన బడ్జెట్ మీద వాడి వేడిగా చర్చ జరిగింది. నీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ మెయిన్స్, ట్రంకుమెయిన్ల నిర్వహణకు మూడు లక్షల 80 వేల రూపాయల అంచనాల మంజూరు విషయమై స్వతంత్రులు సందాని బాషా ఇంత మొత్తం ఎందుకు ఖర్చు అవుతాయని ప్రశ్నించారు. ప్రతి తీర్మానాన్ని కౌన్సిల్ గుడ్డిగా అంగీకరిస్తూ పోతే మునిసిపల్ సిబ్బంది ముంచేస్తారని ప్రత్యేకాధికారి పాలనలో కోటి 50 లక్షలు పనులు జరుగకుండానే కోటేషన్లు స్వీకరించి స్వాహా చేసినట్లు ఆరోపించారు. దీనికి సంబంధించిన చెక్‌బుక్ ఓచర్లు 163 నుంచి 169 వివరాలు తన వద్ద వున్నట్లు చెప్పారు. నిధుల దుర్వినియోగమై విజిలెన్స్ దర్యాప్తు చేయించాలన్నారు. ఈ అంశం పై కొంత ఉద్రిక్తత ఏర్పడింది. క్యాష్ బుక్కులను సభ ముందుంచాలని సందాని గొడవ చేయగా ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తుకు ఆదేశిస్తానని ఛైర్మన్ చెప్పారు. ప్రతి విషయాన్ని పరిశీలించే హక్కు సభ్యుల కుందంటూ

(కొరవ 12 పేజీలో)



గీతా వసంత నవ రాత్రుల ముగింపు కార్యక్రమంలో డా. తుర్లపాటి నరసింహ శాస్త్రిని సన్మానిస్తున్న శ్రీ కె. కామేశ్వర రావు. వి. సీతారామ శాస్త్రి, వాకాటి పెంచలు రెడ్డి ప్రక్కన వున్నారు.

వేదాల్లో ఉన్నత ప్రమాణాలకు రామతత్వం అద్దం పట్టింది!

పర్వమాన సమాజం 21, 22 తేదుల్లో టౌన్‌హాల్‌లో ఈ సారి నిర్వహించిన రామాయణ ప్రజ్ఞ సభల్లో ప్రత్యేకత కొట్టొచ్చినట్లు కనపడింది. మత మౌఢ్యాల కళ్లు తెరిపించే విధంగా ఇద్దరు ముస్లింలు వేదిక నలంకరించారు. హజీ మహ్మద్ హైదర్ అధ్యక్షత వహించిన సభలో గుంటూరు కాలేజి లెక్చరర్ మేజర్ షేక్ మాలాలి మాట్లాడారు. సంస్కృత సాహితీ ప్రపంచంలో ఆది కవి వాల్మీకి - వ్యాస కాళిదాస భవభూతులకు మధుమయ కావ్య జగత్తుకు మార్గ దర్శకునిగా నిలిచాడు. వేదాలలోని వున్నత ప్రమాణాలకు అద్దం పట్టిందన్నారు. ఆదర్శనీయులైన కావ్య నాయకులుగా రుషి శిక్షణ, శిష్ట రక్షణ మానవుల మధ్య అవతరించిన శ్రీ మన్నారాయణుడు లీలా వినోదాలతో చిరకాలం ప్రజల మనో ఫలకాల పై ముద్ర వేసినట్లు చెప్పారాయన. రామచంద్రుడు బంధువులకు, ఆశ్రితులకు, భక్తులకు, సేవకులకు, పశుపక్ష్యాదులకు ఆనంద ప్రదాతయై జగమంతా రామమయం అని శ్లాఘింప బడినట్లు చెప్పారు. అందువల్లే రామాటవత్ వర్తి తవ్యం న రావణా దివత్ అనే వుపదేశం సార్థక మయ్యిందన్నారు.

రెండవ రోజు కె.ఎస్. రామానుజ చార్యుల అధ్యక్షతన జరిగిన సభలో తిమ్మ సముద్రం ఓరియెంటెడ్ కళాశాల ప్రిన్సిపాల్ సూరం శ్రీనివాసులు కాళిదాస రచనలు జీవిత పరమార్థం పై మాట్లాడారు. ధర్మ నిరతి ఒక్కటే ప్రజలకు సుఖశాంతుల నందించ గలదన్నారు. ప్రతి మానవుడు సమాజం నుండి కొంత సహాయాన్ని సుఖ సంతోషాలను కోరుకుంటాడే తప్ప తిరిగి తాను సమాజ శ్రేయస్సుకు సహకరించక, అర్థ కామాల ఆర్జనలో పడి నీతి ధర్మాలను తనకు

నెల్లూరు సంగతులు

అనుకూలంగా మలచుకొని భాష్యాలు భేషజాలు పలుకు తున్నట్లు చెప్పారు. సభాపోషకులు ఛార్టెడ్ అకౌంటెంట్ దుగ్గెట్టి రమణయ్య సభకు పరిచయం చేసి దుశ్శాలువతో సన్మానించారు. సభారంభంలో ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థినులు భాగ్యలక్ష్మి, శ్రీలత, చాముండేశ్వరి, సుబ్బలక్ష్మి, మాదవీదేవి, మధుర గీతా లాపన చేసారు. వర్థమాన సమాజ కార్యదర్శి బి.వి. నరసింహం వందన సమర్పణ చేశారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి 6 కోట్లు!

జిల్లాలో మంచి నీటి సమస్య పరిష్కారానికి అరు కోట్ల రూపాయలు వ్యయమయ్యే ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపినట్లు జిల్లా కలెక్టర్ ప్రేమచంద్ చెప్పారు. తాగునీటి సమస్య పై 23 తేది జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో హరిజన, గిరిజన కాలనీల్లో 136 మంచి నీటి పథకాల విస్తరణకు 159.75 లక్షలు, 495 బోర్లు వేయడానికి 87.95 లక్షలు, 40 రక్షిత నీటి పథకాల మరమ్మత్తులకు 25.45 లక్షలు, సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి 33 గ్రామాలకు తాగు నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి 10 లక్షలు కేటాయించాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. జిల్లాలో మంచి నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సర్వేపల్లి, ఆత్మకూరు,

(కొరవ 11 పేజీలో)

సణుగుడు

* కులద్వేషం ప్రమాదకరం

నెల్లూరు మునిసిపల్ కమిషనర్ శ్రీ డివి రెడ్డిని బదలీ చేశారు. నిజానికి పెద్ద వార్త కారు. అధికారులు వస్తుంటారు; పోతుంటారు. బదలీ అనేది వారి ఉద్యోగ ధర్మంలో ఒక భాగం. అందులోనూ డివి రెడ్డి ప్రత్యేకంగా పేర్కొన దగిన వ్యక్తి కూడా కాదు. నెల్లూరులో రెండేళ్లకు పై నుంచి వున్నారనే కాని నెల్లూరుతో కాని, నెల్లూరీయులతో కాని సంబంధాలు పెంచుకోలేదు. మునిసిపల్ కమిషనర్‌గా సమర్థుడన్పించుకోలేదు. టౌన్ అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదు. ఆయనకు నిజాయితీ పరుడనే సర్టిఫికేట్ కూడా ఇవ్వలేము. ఒక రకంగా చెప్పాలంటే ఎవరు ఛైర్మన్‌గా వెళ్ళినా ఆయన్ను మార్చి మరొక సమర్థుడ్ని తెచ్చుకోవాలని తల పెట్టి వుండేవారు. అటువంటి సాదా, సీదా అధికారిని బదలీ చేయడం పై వివాదం రేకెత్తుతున్న దంటే అందుకు కారణం బదలీ కాదు; బదలీ జరిగిన తీరు.

టెలిఫోన్‌లో ఆదేశాలు వచ్చాయి ఆయనకు - వున్న ఫళంగా ఛార్జి అప్పచెప్పమని; ఎక్కడకు బదలీ చేసింది తెలియదు; ఎందుకు చేసింది చెప్పలేదు. తిరిగి ఎపుడు చెప్తారో కూడా తెలియదు. యు వార్ అండర్ అరెస్ట్ అన్నట్లుంది ఆ బదలీ వ్యవహారం. ఆయన్నింత అవమాన కరంగా ఇంటికి పంపడానికి కారణం - మునిసిపల్ ఎన్నికలలో ఓడిపోయిన వైటి నాయుడు పట్టు పట్టడం. తను గెల్చినట్లు డిక్లేర్ చేయమని నయానా, భయానా చెప్పినా విన నందుకు ఈ శిక్ష వేయించాడు. లేని ఓట్లు వున్నట్లు కలిపి గెలుపు ప్రకటన చేయమంటే ఏ అధికారి రిస్క్ తీసుకుంటాడు? ఉద్యోగానికి ప్రమాదమే కాదు - ఎంత పెద్ద నేరం అది? అదే స్థానంలో తమ కులపోరు వుండి వుంటే తాము చెప్పిన మాట వినకుండా పోతాడా అన్నది తెలుగు నాయకుల ఆక్రోశం; డివి రెడ్డి తమ ప్రత్యర్థి కులం కల్గిన వారు కాబట్టి ఏదైనా మతలబు చేసి వుంటాడని అనుమానం.

ఆ అనుమానమే డిఎస్‌పి లక్ష్మిరెడ్డి, టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వీరారెడ్డిల బదలీకి కారణమైంది. ఆర్‌డిఒ జనార్థన రెడ్డి, టౌన్ మునిసిపల్ ఇంజనీరు రామసుబ్బా రెడ్డిల బదలీకి కూడా ప్రయత్నించినట్లున్నారు కాని, అది ఇంకా వీలు పడినట్లు లేదు.


ఏమిటీ దుర్మార్గం? ఒక కులం వారిని ఎంపిక చేసి, వారా కులం వారైనందుకు శిక్షగా, ఆ కులంలో పుట్టడమే నేరంగా పరిగణించే దుస్సాంప్రదాయం, దుష్ట ఆలోచనలు

డోలేంద్ర

ప్రభుత్వంలో వుండే వారికి ఎందుకు కలుతున్నాయి? అధికారం ఎవరి చేతిలో వుంటే, వారి కులం వారే అధికారులుగా వుండాలా? ఇతర కులాల వారు అధికారులుగా వుండడానికి అనర్హులా? అధికారులది ఇతర కులమైతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారా? తమ విధి నిర్వహణ బాధ్యతను, చట్టపరమైన నియమావళిని ప్రక్కన పెట్టి వ్యవహరిస్తారా? ఎంత మూర్ఖంగా, అనాగరికంగా, అప్రజాస్వామికంగా ఆలోచిస్తున్నారు; అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు ప్రభుత్వ నేతలు.

కులాభిమానం వుండవచ్చు; కాని కుల ద్వేషం ప్రమాదకరం. అది సామాజిక జీవనాన్ని కలుషితం చేస్తుంది! అధికారంలో వుండే వారి కుల పరంగా ఆలోచించి, కుల పరంగా నిర్ణయాలు తీసుకొంటే సాంఘికంగా తలెత్తే దుష్పరిణామాలను వూహించగలమా? ఇంత సంకుచిత దృక్పథం కల్గిన వారు సమ దృష్టితో పరిపాలన

(కొరవ 8 పేజీలో)



PHILIPS ఫిలిప్స్

టి.వి.లు, రేడియోలు, స్టీరియోలు.
మిక్సీలు, ఐరన్‌లు, జ్యూసర్‌లు.



ఆథరైజ్డ్ డీలర్స్ SS పాయింట్ సంపులోరు నెల్లూరు

నిర్మల వక్కపొడి

చేతితో తాకకుండా పూర్తిగా యంత్రాల సహాయంతో తయారౌతున్న నిర్మల వక్కపొడి

15 పైసల పొట్లాలు రుచి చూడండి

రెండేళ్లు ఎదురు చూసేకంటే ఒకసారి పంట వేయడం ఉత్తమం!

రొయ్యల వైరస్ భారత దేశంలోకి ఎటూరానే వచ్చింది. దాన్ని ఎవరు తెచ్చారు? ఎవరు నేరస్తులు? అన్న వివాదం అవసరమే అయినప్పటికీ, దాన్నే వాదించుకుంటూ కూర్చుంటే మనకు పొట్ట నిండదు; దాన్నుంచి ఎట్లా బయట పడాలన్నది ఆలోచించు కోవడమే విజ్ఞత. ఈ విషయంలో ప్రధానంగా మూడు పద్ధతులు గోచరిస్తున్నాయి. వివిధ దేశాల శాస్త్రజ్ఞులు వీటిని సూచిస్తున్నారు. అయితే ఇక్కడ మనం ఒక విషయం ప్రధానంగా గుర్తుంచుకోవాలి. ఈ వైరస్‌కు సంబంధించికాని, దాని ఉనికి గురించి కాని, దాన్నుంచి బయటపడే విషయంలో కాని ఏ దేశంలోని ఏ ఇద్దరు శాస్త్రవేత్తలకు కూడా ఏకూడా ఏకాభిప్రాయం కుదరడంలేదు. అందువల్ల అందరు చెప్పేది విని, వాటిలో మనకేది మంచిదని తోస్తే, దాన్ని పాటించడం అవసరం.

శాస్త్రవేత్తలు సూచించే మూడు విధానాలు-

ఒకటి క్రాప్ హాలిడే;

రెండు రిజర్వాయర్, క్లోరిన్ ట్రీట్‌మెంట్, మూడు ఏదీ లేకుండా సరైన సీడ్, మేత యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేయడం.

క్రాప్ హాలిడే

క్రాప్ హాలిడేకు సంబంధించి, కొందరు ఆరు నెలలు, కొందరు ఒక పంట కాలం, కొందరు రెండేళ్లు అగమంటున్నారు. ఈ వైరస్ మొదట కన్పించింది-1994 సెప్టెంబరు

> వ్యాధుల నివారణలో ఏ ఇద్దరు శాస్త్రవేత్తలకు ఏకాభిప్రాయం లేదు! రొయ్య పిల్లలు, మేత, నీటి యాజమాన్యంలో జాగ్రత్త పడితే ఒక పంట ఛాన్స్ తీసుకోవచ్చు!

అక్టోబరు నెలల్లో! అంటే ఇప్పటికి ఆరు నెలల కాలం గడిచి పోయిందన్న మాట. కానీ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికి పలు చెరువులలో వ్యాధి సోకి, రొయ్యలు మరణిస్తూనే వున్నాయి. శాస్త్రవేత్తల సలహా పాటించి అందరు రైతులు క్రమ శిక్షణతో ఆరు నెలల కాలం వేచి వుండి వుంటే ఎట్లా వుండేదో చెప్పలేము. కాని అది జరగలేదు. ఆరు నెలల సమయం గడిచి పోయింది; సమస్య మాత్రం అట్నే వుంది. అందువల్ల ఆ పద్ధతుల గురించి మాట్లాడడం అనవసరం.

రెండేళ్లు ఎదురు చూసే ఓపిక, ఆర్థిక స్తోమత ఏ రైతుకూ లేదు. కంపెనీలు కూడా భరించలేవు. వడ్డీలు పెరిగిపోతాయి ; ఉత్సాహం చచ్చిపోతుంది. హేచరీలు, ఫీడుమిల్లుల వంటి అనుబంధ పరిశ్రమలు మూత పడిపోతాయి. తిరిగి వాటిని పునరుద్ధరించడం కష్టం. సాంకేతిక నిపుణులు, ముడి పదార్థాలు లభించవు. వాటి నన్నింటినీ మళ్లీ సేకరించడం చాలా శ్రమతో కూడిన పని. యంత్ర పరికరాలను అంతకాలం చెడకుండా కాపాడుకోవాలి. ఒక రకంగా ఆలోచిస్తే రెండేళ్లు వేచి వుండడమంటే, ఆ పరిశ్రమను, ఆ వ్యాపకాన్ని దాదాపుగా వదిలేయడమే అవుతుంది.

అంత తీవ్ర నిర్ణయానికి వచ్చేముందు, ఒక సారి పంట వేసి చూడడం రైతుకు అన్ని విధాలా శ్రేయస్కరం. నష్టం వస్తుంది కదా అంటే రావచ్చు; కాని నష్టానికి సిద్ధపడైనా సరే ఒక ఛాన్సు తీసుకోవడం

(కరప 7 పేజీలో)



పొన్నలూరు కోటా రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 23 తేది గూడూరులో జరిగిన స్మారక సభలో డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణను సన్మానిస్తున్న బెజవాడ గోపాలురెడ్డి, కోటారెడ్డి కుమారుడు సనత్ కుమార్ రెడ్డి

మురికి కాలువ నిర్మాణ లోపం- మంచి నీటి బావికి శాపం!

ఎండలు ముదరడంతో కావలి ప్రజలు నీటికై కటకట లాడుతున్నారు. వున్న బావుల్లో అంతంత మాత్రంగానే వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రైల్వే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఓ మంచి నీటి బావి మురికి నీరుతో నిండిపోయి పనికి రాకుండా పోయింది. ఉదయగిరి రోడ్డులో కొత్తగా నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద మురికి నీటిని మళ్లించేందుకు 8 లక్షల వ్యయంతో కాల్వ నిర్మించారు. ఈ కాల్వ పను లను అంతంత మాత్రం చేయడంతో ఆ మురికి నీరంతా బ్రిడ్జికి దిగువ నుంచి వున్న మంచి నీటి బావిలోకి వెళ్లి పోతున్నాయి... పందలాది కుటుంబాలకు నీరు కలుషిత మవడం వల్ల బావిని వినియోగించడం మానేశారు. మురికి నీరు ప్రవేశిస్తున్న విషయాన్ని మునిసిపాలిటీ దృష్టికి తీసుకెళ్లగా తమ

జిల్లావార్తలు

పరిధిలోనికి రాదని రైల్వే శాఖను సంప్రదించమని సలహా యిచ్చారట. స్థానిక రైల్వే అధికారులు ఈ విషయం తెలుపగా తమ శాఖ వున్నతాధికారులు పట్టించుకొని పరిష్కరించాలి తప్ప

కరప 7 పేజీలో

KASTURI DEVI ENGLISH MEDIUM SCHOOL

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ (కస్తూరిదేవి విద్యాలయ అనుబంధ సంస్థ)
దర్గామిట్ట, నెల్లూరు - 524 003. ఫోన్: 26461.

వ్యాపార దృష్టితోకాక అంకిత భావంతో పనిచేస్తున్న విద్యాసంస్థ.
నూతన కమిటి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో పయనిస్తున్న సంస్థ.

అడ్మిషన్లు

L.K.G. నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగును. చేరదలచినవారు May 24వ తేది నుండి జరుగు ప్రవేశ పరీక్షలో పాల్గొనవలెను.

ప్రత్యేకతలు

- ☆ ఆహ్లాదకరమైన వాతావరణం
- ☆ విశాలమైన ఆట స్థలం.
- ☆ క్రమశిక్షణతో క్లాసుల నిర్వహణ

లాభాలు ఆర్జించడం కాదు మా ధ్యేయం! మీ చిన్నారుల బంగారు భవిష్యత్ మా ఆశయం!!

-సెక్రటరి మరియు కరస్పాండెంట్

ROOPA ADS - Ph:25885

కావలెను : మా విద్యాలయమునందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన టీచర్లు కావలెను. ఆసక్తి కలవారు నేరుగా సంప్రదించగలరు.

నెల్లూరు నలుచెరగుల్లో
విశ్వకుమారుడు

కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగలేదు!

నెల్లూరు మునిసిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా పడింది. 25 తేదీ జరిగిన మునిసిపల్ సమావేశంలోనే ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాల్సింది. ఎన్నికకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలు అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంటు అధికారులు ఇవ్వనందున వాయిదా వేస్తున్నట్లు ఛేర్మన్ వివేకానంద రెడ్డి సమావేశంలోనే ప్రకటించారు. ఈ పదవుల కోసం 18 మంది దరఖాస్తు చేసారు. వీరిలో మాజీ కౌన్సిలర్లే 8 మంది వున్నారు. మునిసిపాలిటీలో వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్డ్ అయిన 10 మంది అధికారులు కూడా దరఖాస్తు చేసారు. ఎన్నిక జరిగి వుంటే లేనిపోని రభసలో వివేకా చిక్కుకొనే వారు. కాని తెలివిగా తప్పించుకొన్నారు.

నెల్లూరు ఆర్డీఓ బదలీ

గత గురువారం మునిసిపల్ కమిషనర్ కెప్టెన్ డివి రెడ్డి బదలీ అయ్యారు. ఈ వారం నెల్లూరు ఆర్డీఓ జనార్ధన రెడ్డి వంతు వచ్చింది. ఇంకా ఎక్కడా ఆయనకు పోస్టింగు ఇచ్చినట్లు లేదు. కొత్త ఆర్డీఓగా హైదరాబాద్ నుంచి శ్రీదేవిని నియమించారు. మునిసిపల్ ఎన్నికల తర్వాత నెల్లూరులో పని చేస్తున్న అధికారుల్లో బదలీ అయిన వారిలో జనార్ధన రెడ్డి మూడోవారు. రాజకీయ బదలీ 'కత్తి' వేటు నుంచి మునిసిపల్ ఇంజనీరు రామసుబ్బా రెడ్డి ప్రస్తుతం ఒక్కడే మిగిలి వున్నాడు. బహుశా ఆయనకూ బదలీ తప్పదేమో! బదలీలపై బదలీ చేయిస్తున్న తెలుగు తమ్ముళ్లను ప్రజలు ఎంత ఈసడించి కొంటున్నారో అర్థం చేసుకోకుండా ఈ పనులకు పాల్పడరు.



ఉత్తరక్రియలు

మా ఆరాధ్య దైవం, మా అభివృద్ధి కారకులు

బోగొల్లునారాయణరెడ్డిగారు

పాటూరు

23.4.95 తేది స్వర్గస్తులైనారు వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలుగాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

3.5.95 తేది బుధవారం పెద్దకర్మ

నెల్లూరు దర్గామిట్ట రెవెన్యూ కాలనీ, వెంకటరమణ క్లినిక్ మా స్వగృహంలో జరుపబడును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య: పిచ్చమ్మ
తమ్ముడు: బోగోలు చంద్రారెడ్డి
కుమారులు-కోడళ్లు: బి. వేణుగోపాల్ రెడ్డి - రేవతి
డా. బి. ప్రభాకర రెడ్డి - సరోజిని
ఇంజనీర్ బి. మోహనరెడ్డి, నిర్మల
మనుమలు - మనుమరాండ్రు: అనూజ, వంశి, సతీష్ సత్యనాథ్ ఉదీప్, సందీప్

కొత్త ఎక్సైజ్ ఎస్‌పి

జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పి. సంజీవ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నెల్లూరు డిపో మేనేజరుగా వుండేవారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌పి దివాకర్‌ను పదోన్నతి కల్పించి నెల్లూరులో నే నియమించేటట్లున్నారు.

తిక్కవరపు రామరెడ్డి జయంతి!

తిక్కవరపు రామరెడ్డి 104 జయంతి మహోత్సవం 30 తేది ఆదివారం టౌన్‌హాల్‌లో జరుగుతుంది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి విశ్వనాథ సత్యనారాయణ గూర్చి, స్వయంపాకుల శ్రీనివాసులు, గుర్రం జాషువా ఖండ కావ్యాలు, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, దువ్వూరి రామిరెడ్డి రచనల గూర్చి మాట్లాడుతారు. సభలో స్వర్గీయ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ స్మృత్యంకంగా వాసగే సన్మానాన్ని శ్రీమతి నవరత్నం వీరాస్వామి స్వీకరిస్తారని సాహిత్య సదస్సు కార్యదర్శి గోసుకొండ వెంకట సుబ్బయ్య తెలియజేస్తున్నారు.

జడ్పీలో కాంగ్రెస్ విప్ శివరామకృష్ణారెడ్డి

జిల్లా పరిషత్‌లో కాంగ్రెస్ పార్టీ విప్‌గా బుచ్చిరెడ్డి పాళెం టిసి సభ్యుడు ఏలూరు శివరామ కృష్ణారెడ్డిని నియమించారు. జడ్పీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉపనాయకుని ఎన్నికకు విప్ సన్నాహక సమావేశం పెడతారు.

సబ్ జడ్జిల నియామకం

కావలి, గూడూరు, కోవూరు సబార్డినేట్ జడ్జి కోర్టులకు కొత్త న్యాయమూర్తులు నియమింప బడ్డారు. కావలికి నిజామాబాద్ నుంచి జి. శ్యామ్ ప్రసాద్‌ను, గూడూరుకు రంగారెడ్డి జిల్లా నుంచి సి.ఎస్.డి. విజయకుమార్, కోవూరుకు తిరుపతి నుంచి టి. రామరాజు వచ్చారు. వీరందరూ నెల్లూరు సబార్డినేట్ జడ్జి మహమ్మద్ గౌస్ షరీఫ్ బాషా నుంచి బాధ్యతలు స్వీకరించాలి.

బార్ అసోసియేషన్ వార్షికోత్సవం!

పట్టణ న్యాయ వాదుల సంఘం వార్షికోత్సవం 29 తేది వి.ఆర్.సి. గ్రౌండ్‌లో జరుగుతుంది. హై కోర్ట్ న్యాయమూర్తి డి. రెడ్డప్పరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అసోసియేషన్ అధ్యక్షులు పి.వి. రమణారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

సడ్సన్ హౌసింగ్ షేర్ల జారీ!

మద్రాసులో పేరెన్నికగన్న గల ప్రముఖ పారిశ్రామిక వేత్త, హోటల్ తాజ్ కోరమండల్ ఎం.డి నెల్లూరీయుడు డి. సుధాకర రెడ్డి కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టుతున్నారు. హౌసింగ్ డెవలప్మెంట్ ఇండియా పేరుతో మద్రాసు అన్నానగర్ 18.32కోట్ల వ్యయంతో అపార్ట్‌మెంట్స్ కట్టబోతున్నారు. దీని కోసం సంస్థ 10 రూపాయల షేర్ విలువతో 9 లక్షల పబ్లిక్ ఇష్యూలను మే 3 తేది విడుదల చేస్తుంది. పలు వ్యాపారాల్లో తిరుగు లేదనిపించుకొన్న సుధాకర రెడ్డి ఈ రంగంలోను నిలదొక్కు కొంటారన్నదానిలో సందేహం లేదు. ఇన్వెస్టరదే ఆలస్యం!

పాపను ఎవరు, ఎందుకుతగులబెట్టారు?

స్టోన్‌హౌస్‌పేట రేబాల వారి సందులో బుధవారం వుదయం జరిగిన తొమ్మిదేళ్ల బాలిక వనలక్ష్మి సజీవ దహనం వార్త విని ద్రవించిన హృదయ ముండదు. ఈ చిన్నారి పై కిరోసిన్ పోసి తగుల పెట్టిన దుర్మార్గుడెవడో అర్థం కావడం లేదు. పాప తన మరణ వాంగ్మూలంలో గడ్డంతో నల్లగా వున్న వ్యక్తి కిరోసిన్ పోసి నిప్పంటించి గోడ దూకి పరారైనట్లు చెప్పింది. బాలిక తల్లి రమణమ్మ తెలుగు యువత నాయకుడు రంగరాజన్ ఇంటిలో పనిమనిషి. ఆ ఇంటి వెనుక వున్న రూంలోనే కాపురం వుంటున్నారు. వనలక్ష్మి ఏదైనా సంఘటన చూసిందా; దాన్ని బయటకు చెబుతుందని ఎవరైనా ఈ దారుణానికి పాల్పడ్డారా అనే విషయాలు పోలీసు లోతుగా దర్యాప్తు చేస్తే గాని వెల్లడి కావు. అసాంఘిక సినిమాలు చూసి పాపనే ఈ పనికి పాల్పడి వుండవచ్చని పోలీసులు చెప్పడం వారి పని తీరును శంకించ వలసి వస్తుంది. ఈ సంవత్సరం మొదటి నుండి ఇప్పటి వరకు 11 మంది మైనర్ బాలికలు వివిధ సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయారు. వీటికి కారణభూతులైన ఒక్కడినైన అరెస్ట్ చేసి పోలీస్ తమ చిత్తశుద్ధి ప్రదర్శించ లేదు.

మరణాలు

నెల్లూరు వైశ్య ప్రముఖుడు, సర్వోదయ కాలేజి ఉన్నతికి కారకుడు, సిసి సుబ్బరాయుడు గారి కుమారుడు, ఇంజనీరు, సుబ్బరాయుడు గారి వ్యాపార బాధ్యతలను చూస్తున్న సుబ్బు కృష్ణమూర్తి చిన్న వయస్సులోనే 14.4.95 తేది అకాల మరణం పాలయ్యాడు. సుబ్బరాయుడి గారికి ఈ వయస్సులో చేతికంది వచ్చిన కుమారుడి మరణం వర్ణించలేనిది. సుబ్బరాయుడు గారికి మా సానుభూతి.

* * *

అందంగా, చూడ ముచ్చటగా, అందరిని ఆకట్టుకునేట్లు ఇళ్ళు నిర్మాణం చేసే ఇంజనీరు బి. మోహన్ రెడ్డి, డా. ప్రభాకర రెడ్డి గారి తండ్రి బోగొల్లు నారాయణ రెడ్డి 82వ ఏట మరణించారు. వారికి ముగురు కుమారులు.

ఫ్యాక్టరీలకు పనికివచ్చు పొలం 10 ఎకరాలు

అమ్మబడును

నెల్లూరుకు రెండు కిలోమీటర్ల దూరంలో అల్లీపురం రోడ్డులో మెయిన్ రోడ్‌కు దగ్గరగా ఫ్యాక్టరీలకు, ఇండ్లప్లాట్లకు పనికివచ్చు సమృద్ధిగా నీటి వసతి గల్గిన 10 ఎకరాల పొలం అమ్మబడును.

పి. పెంచలరెడ్డి, 24/2, 498 సరస్వతి నగర్
దర్గామిట్ట - నెలూరు. ఫోన్: 27910

ఆంధ్రప్రదేశ్‌లో నెంబర్ 1 సిమెంట్
ప్రియా 53 గోల్డ్



మెగా సిమెంట్

భారీ కట్టడాలకు వాడతగిన స్పీడ్ సిమెంట్

• ఇది ప్రియదర్శిని సిమెంట్ ఉత్పాదన . . .

రొయ్యలు

5 పేజీ కొరవ

మేలవిస్తున్నది. గట్టెక్కితే అదృష్టం లేకుంటే ఈ పిల్ల అక్కడతో విరగడై పోతుంది.

ధాన్యం తీసుకుని పాగా వేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించడం అవసరం. ఎంతో పెట్టుబడి ఇమిడి వుండే ఈ వ్యాపకంలో చిన్న పొరపాటు సైతం పెద్ద రిస్కుగా పరిణమించ వచ్చు.

రొయ్య పిల్లలు ఎంపిక, మేత రకం, మేత వాడేవిధానం, నీటి యాజమాన్యం, వ్యాధుల, వలలు వంటి పరికరాలు, పక్షుల నుంచి రక్షణ తదితర విషయాలన్నింటిలోనూ ఈ జాగ్రత్త వుంటాలి.

రొయ్య పిల్లలు

ఈ వైరస్ ప్రధానంగా రొయ్య పిల్లల ద్వారా వ్యాపిస్తుందని ఒక అభిప్రాయం. అందువల్ల హేచరీల నుంచి ఎంపిక చేసుకునే పిఎల్ సైజు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. పలు హేచరీలు అధిక ఉత్పత్తి కోసం అక్రమ పద్ధతులు పాటిస్తుంటాయి. ట్యాంకులలో నీటి ఉష్ణోగ్రత పెంచి పేచింగ్ శాతాన్ని అధికం చేసుకోవడం; కంకొక ప్రక్క రకరకాల మందులు గుప్పించి, వాటిని ప్రతికించడం, చిన్నసైజు పిల్లలను అమ్మివేయడం వంటి అక్రమాలకు పాల్పడుతుంటారు. ఇక్కడ రైతులు ప్రధానంగా గమనించ వలసింది- పిఎల్ సైజుకు వచ్చిన తర్వాత వాటిని ఆరు బయలు ట్యాంకులకు మారుస్తున్నారా లేదా; ఒక్కొక్క ట్యాంకులో లేదా లీటరుకు ఎన్ని పిల్లలు వుంచారు; అవి ఆరోగ్యంగా వున్నాయా లేదా అన్నది.

పెద్ద లోపల ట్యాంకులలోనే పిఎల్ 20 వరకు పెంచి, అమ్మితే వాటిని కొనడం అనవసరం. సాధారణంగా అవి ఏ రకమైన ఒత్తిడినీ తట్టుకోలేవు. ఆరు బయలు ట్యాంకులలో వుంచినవి- కనీసం పదిరోజుల పాటు వుంచితే- అవి మనవాతావరణ పరిస్థితులకు కలవాటు పడిపోతాయి. చెరువులలో సులభంగా బ్రతుకుతాయి.

ట్యాంకులలో లీటరు నీటికి 25నుంది 30 లెక్కన రొయ్య పిల్లలు పెంచితే మంచిది కాని కొన్ని హేచరీలు కక్కుర్తికి పాల్పడి 200 వరకు పెంచుతాయి. అంత రద్దీ పరిస్థితులలో వాటిని బ్రతికించాడానికి తప్పని పరిగా మందులు వాడి తీరాలి. ఆ పనివత్తుల్లో యాంటిబయాటిక్‌లు మాత్రమే తిని బ్రతికిన పిల్లలలో రోగ నిరోధక శక్తి వుండదు. చెరువులలో సులభంగా రోగాల పాలౌతాయి. వాటికి ఏ మందులూ పనిచేయవు.

పిల్లల ఆరోగ్యం పరీక్షించడానికి ఒక నులభమైన పద్ధతి వుంది. ఒక చిన్న బక్కెట్ లేదా టబ్‌లో పంద పిల్లలు లెక్కపెట్టి, ఉప్పునీటిని 10నుంచి 20 పిపిటి వరకు ఒకే సారి తగ్గించి రెండుగంటలపాటు పరీక్షించిరం. అవి ఆ ఉప్పునీటి మార్పును తట్టుకొని కనీసం 85 శాతం బ్రతికితే ఆరోగ్యంగా వున్నట్లు. 70-75 కంటే నష్టావల్ తగ్గితే వాటిని కొనకూడదు.

ఫార్మాలిన్ రసాయనం 100 పిపిఎం కలిసిన నీళ్లలోనూ ఇదేమాదిరి పరీక్ష చేయాలి. అక్కడ అవి 80 శాతం కంటే ఎక్కువ బ్రతికి తీరాలి. ఏ హేచరీలోనైనా రొయ్య పిల్లలు కొనేముందు ఈ పరీక్ష చేసి తీరాలి. పట్టుపట్ట వచ్చు.

రొయ్య పిల్లలు ఆరోగ్యంగా వుంటే బాక్టీరియా, ఫంగస్, ప్యారసైట్, ప్రోటోజోవాంటి జబ్బులను తట్టుకుంటాయి. ఆ రకం జబ్బులు నిరోధించ గల్గితే, వైరస్‌ను కూడా పార్శ్వమైనంత ఎక్కువ కాలం దూరంగా నిలువరించవచ్చు. ఆరోగ్యకర వాతావరణంతో వైరస్ సోకే అవకాశాలు తక్కువ.

మేత

పిల్లల తర్వాత రైతులు జాగ్రత్త పడవలసిన అత్యంత ప్రధాన విషయం -మేత. మేత ద్వారా కూడా వైరస్ సోకే అవకాశం వుందని కొందరు శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నప్పుడు ఆ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పదు.

త్వరితంగా పెరుగుదల చూపించడానికి చాలా కంపెనీలు, ముఖ్యంగా తైవాన్, థాయిలాండ్ కంపెనీలు యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్ వంటివి వాడుతుంటాయి. అటువంటి అనుమానం కల్గిన కంపెనీలను దూరంగా వుంచాలి. రొయ్య తలకాయలు వాడే మేత జోలికి పోవద్దు. శాస్త్రీయ ఆధారం లేక పోయినప్పటికీ, రొయ్య తలకాయల ద్వారా వైరస్ వచ్చి అవకాశం వుందన్న వారం ఒకటి వుంది కాబట్టి ఎందుకు రిస్కు తీసుకోవడం?

రెండు మూడు వేలకు పైబడిన మేతను వారం ప్రమాదకరం. నిల్వ వుంచిన మేతలు వారాలు, ప్రైడ్ తయారయ్యే మేతలు ఎంచుకోవడం ఉత్తమం. అనేక రిస్కు పరిస్థితులలో వున్నప్పుడు అధిక ధరలు పెట్టి విదేశీ మేతలు వాడే కంటే, ధర తక్కువలో నాణ్యత పాటించే స్వదేశీ కంపెనీలను ఎంచుకోవడం శ్రేయస్కరం.

మేత వాడే పద్ధతుల్లోనూ మార్పులు రావాలి. చెక్‌ట్రేలు అచ్చితమైన కొలతలలో చేయించి, పాంతకు నాలుగు ట్రక్కుల చొప్పున లెక్కప్రకారం మేతను కొద్ది కొద్ది పరిమాణంలో వేయాలి. రోజుకు పది, పన్నెండు పార్లుగా, అంటే రెండు మూడు గంటల కొకసారి మేత మోనా మంచిది. దీనివల్ల చెరువులో నీటి కాలుష్యం ఎర్పడకుండా కాపాడు కోవచ్చు;

చెక్‌ట్రేలు పదే పదే పరీక్షించి మేత ఇవ్వడం వల్ల మేత ఖర్చు తగ్గించుకోవచ్చు. చెక్‌ట్రేలో కన్పించే ప్రకారం రొయ్యలు పూర్తిగా తింటున్నాయని ధృవ పడిన తర్వాతే, మేత ఇవ్వాలి.

నీటి యాజమాన్యం

ఆరు నెలల క్రితం వరకు రొయ్యల చెరువుల్లో కనీసం రోజుకు 20 నుంచి 30 శాతం నీటి మార్పిడి చేయడం శ్రేయస్కరమని చెప్పేవారు. ఇప్పుడు ఎంత తక్కువ నీటి మార్పిడితో చెరువును కాపాడుకోగల్గితే, అంత మంచిది అంటున్నారు.

కాలువలు, సముద్రజలాలలో వైరస్ క్రిములు వుండే అవకాశం వుంది. కాబట్టి నీళ్లు తరచు మార్చి ఆ వ్యాధి కొని తెచ్చుకొనే కంటే, ఆ నీటి జోలికి పోకుండా వుండడం ఉత్తమం.

ఒక శాస్త్రవేత్త సూచన ఏమిటంటే - మొదటి సారి చెరువు నిండా నీరు తోడి, క్లోరిన్‌తో శుద్ధిచేసి, వారం వ్యవధి తర్వాత పిల్లలు స్టాక్ చేయడం; ½ అప్పటినుంచి పంట పూర్తికాలం కాలువ లేదా సముద్ర జలాల జోలికి పోకుండా ఫిల్టర్ పాయింట్ నీటిపై ఆధార పడడం ద్వారా వైరస్ ప్రమాదాన్ని నివారించ వచ్చునంటున్నారు. ఇది పరిశీలించదగిన విషయమే.

నీటి మార్పిడిని ఎంత తగ్గిస్తే అంత మేలు. నీళ్ల మార్పిడప్పుడు, ఆ నీటి ద్వారా చెరువుకు కాలువల్లోని నీటికి సంబంధం ఏర్పడుతుంది. కాలువలో వైరస్ వుంటే వెంటనే తూము ద్వారా చెరువులోకి ప్రవేశిస్తుంది. కంయిమల్ నీటి మార్పిడిని నివారించి, ఎరియేటర్ల ద్వారా ఆక్సిజన్ పరిమాణాన్ని కాపాడుకోవాలి. నీరు చెడిపోకుండా వుంటానికి మేత, రసాయనిక ఎరువులు వాడకుండడంతోపాటు, మేత పూర్తి కాకుండా చూడాలి. ప్రైడ్ ప్లాంక్టన్ మీద ఆధారపడడం కోసం ఎరువులు వేసి చెటు కోడి తెచ్చుకోవడం అనవసరం.

చెరువుల సమస్య ఇతర విషయాల గురించి వైవారం చర్చించుకుందాం!

జిల్లావార్తలు

5 పేజీ కొరవ

తామేమి చేయాలి నుంటున్నారు. నీటిపై ప్రజలు తప్పులు తెలుసుకొని ఎవరో ఒకరు కల్పించుకొని కార్య లోకెజిని ఆరిటట్టి మంచి నీటి వనరులను కాపాడ వలసిన అవసరం ఎంతైనా వుంది.

కార్ల దొంగలు పట్టుబడ్డారు!

గూడూరు, నాయుడుపేట, సూళ్లూరు పేట, కాళహస్తి ప్రాంతాల్లో జరిగిన కార్ల దొంగతనాలకు బాధ్యులైన ముఠాను గూడూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకొన్నారు. మద్రాసుకు చెందిన కుమార్, కన్నన్ కార్లను దొంగతనం చేయడంలో సిద్ధహస్తులు. 94 సెప్టెంబరులో సూళ్లూరుపేట రైల్వే క్వార్టర్స్ వద్ద నిలిపి వున్న టి.ఎం.జె. 4561 కారును స్పేర్ పార్టులు తొలగించి వేసుకెళ్లి పోయారు. డిశంబర్‌లో సూళ్లూరుపేట, 95 జనవరి నెలలో నాయుడుపేట, మార్చి నెలలో గూడూరుల్లో ఇటువంటి దొంగతనాలు పాల్పడ్డారు. ఏప్రిల్ 21 తేదీ గూడూరుకు చెందిన మదార్ సాహెబ్ కారు కూడా ఇదే విధంగా దొంగలించి సాయిబాబా మందిరం వద్ద దాటుగా నిలిపి వచ్చిన కన్నన్, మరో కారును గాలం వేయను కర్నాల పీఠిల్ ప్రయత్నిస్తుండారు. అదే సమయంలో గస్తీ తిరుగుతుండిన కానిస్టేబిల్ క్రాంతి కుమార్, హోంగార్డు వేణులు అనుమానంతో అతన్ని ప్రశ్నించగా తడబడి సమాధానం చెప్పడంతో స్టేషన్‌కు తీసుకొచ్చారు. అక్కడ తీగ లాగితే డొంకంతా కదిలింది. వీరిద్దరు ఇంతకు ముందు కార్లలోని పేపర్లార్డులు దొంగలించే వారట. ఒక కేసులో మద్రాస్ జైలు శెళ్లి అక్కడున్న కార్ల దొంగ పాయికుమార్ ద్వారా 'టెక్నిక్స్' నేర్చుకొని రూటు మార్చుకొన్నారట. వీరు దొంగలించిన కార్లను కుంభకోణం, అలంపట్టారులలో అమ్మినట్లు చెప్పగా వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. నేరును డి.ఎస్.పి. ఎ. రాధ ఆధ్వర్యంలో, ఇన్స్‌పెక్టర్లు వెంకట రామిరెడ్డి, నాయుడుపేట ఎస్ఐ దేవకుమార్ ప్రతిభ వంతంగా విచారించి కార్ల దొంగల ఆట కట్టించారు.

జిమ్మార్తు

సంవత్సరచందా రూ. 100/-

అర్ధసంవత్సర చందా రూ.50/-

విడిప్రతిరూ. 2/-



నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డికి ఎసినగర్‌లో అభినందన సభ ఏర్పాటు చేసి పుష్పహార మిందులో సత్కరించిన టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ



చిన్ని సుబ్బుకృష్ణమూర్తి, B.Tech

ప్రొ: హోటల్ అశోకా, ట్రంకురోడ్డు, నెల్లూరు

జననం: 1959 మరణం: 14.4.95

అతి చిన్న వయస్సులోనే తనువు చాలించి కానరాని దూరాలకు చేరిన మా ప్రియతమ కుటుంబ సభ్యుడు

చిన్ని సుబ్బుకృష్ణమూర్తిని ఇక చూడలేమన్న నిజం మమ్మల్ని బాధా తప్త హృదయుల్ని గావిస్తుంది. వారి పవిత్ర అత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ

శ్రద్ధాంజలి ఘటిస్తున్న...

భార్య: **చిన్ని లలితమ్మ** కుమారులు: **చిన్ని రాజేష్, చిన్ని రోహిత్**

తండ్రి: సిసి సుబ్బరాయులు తల్లి: చిన్ని ధనమ్మ

(Founder President: Sri Sarvodaya College)

సోదరుడు: చిన్ని సుబ్బారావు వదిన: చిన్ని పద్మశ్రీ

అక్క: ఎమ్. సూర్యకాంతమ్మ బావగారు: మురారెట్టి సుబ్బరాయుడు

అక్క: వి. భాగ్యలక్ష్మి బావగారు: వల్లంకొండు సుధాకర్

చెల్లెలు: జి. విజయలక్ష్మి బావగారు: గుంతా సుబ్రహ్మణ్యం

చెల్లెలు: Dr. శాంతి, M.D., U.S.A., బావగారు: Dr. హరీష్, M.S., U.S.A.



ఈ నెల 20 తేది ఢిల్లీలో జరిగిన ప్రఖ్యాత జర్నలిస్ట్ జి.కె. రెడ్డి అవార్డ్ ప్రదానోత్సవంలో ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు గారి నుండి అవార్డును స్వీకరిస్తున్న ఇండియాటుడే సంపాదకుడు అరుణ్‌పూరి, ఆర్థికమంత్రి మన్‌మోహన్ సింగ్, చక్కపరపు సుబ్బరామరెడ్డి.

పవన్ సచ్ దేవ

2 పేజీ కొరవ

సెబి అభ్యంతరం తెల్పింది. కన్వర్ట్స్ రేటు అనే విషయం స్పష్టం చేయలేదని నిరసించింది. దాన్ని సరిదిద్దడానికి సచ్‌దేవ సరైన ప్రయత్నం చేయలేదు. కావాలని కాలయాపన చేశాడు.- ఫలితం - సెబి విచారణ ప్రారంభించింది. లోతుకు పోయే కొద్దీ చాలా లొసుగులు బయట పడ్డాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో మూడు రోజులు అప్పి షేర్ల లావాదేవీలు నిల్చిపోయేంత తీవ్ర పరిస్థితులేర్పడ్డాయి. సచ్‌దేవ షేర్లు అమ్మిన ఒక బ్రోకరు 13 కోట్లు బాకీ పడ్డాడు. పరిస్థితి సచ్‌దేవ చేయిదాటి పోయింది. సెబి అధికారులు, ఇష్యూకు లీడ్ మేనేజర్లుగా వ్యవహరించిన స్టేట్ బ్యాంకు పెద్దలు, ఇతర సంస్థల ఉద్యోగులు సచ్‌దేవతో చేతులు కలిపిన విషయం బయట పడింది. వారందరూ సస్పెండయ్యారు. విషయం పార్లమెంట్‌లో చర్చకు వచ్చింది; సిబిఐ రంగంలోకి దిగింది; సచ్‌దేవ అరెస్టయ్యారు; బెయిల్ కూడా దొరకలేదు; మెర్సిడెజ్ బెంజ్ కార్లలో తిరిగిన వాడు తీహార్ జైలు గదులలో నివసించాల్సి వచ్చింది.

ఇంకొక ప్రక్క ఇష్యూలో పెట్టుబడి పెట్టినవారు తమ డబ్బు వెనక్కి తీసుకొన్నారు. గ్యారంటీ అన్న నమ్మకంతో ఇష్యూ పూర్తయిందని ప్రకటించడంతో అండర్ రైటర్లు మొండి చేయి చూపించారు. మిగిలిన సొమ్ము వాపసు చేయమని సెబి ఆదేశించింది. మొత్తం గోవింద కొట్టింది.

700 కోట్లకు అధిపతి కాబోయిన సచ్‌దేవ వారం తిరిగే సరికల్లా బికారి అయిపోయాడు. బెంగుళూరులో సాధించిన హోటల్ స్థలానికి ఏప్రిల్ 30 తేదీలోగా 100 కోట్లు కట్టాలి. అంత డబ్బు అతడి దగ్గర లేదు. అడ్వాన్సుగా కట్టిన 60 కోట్లు కోల్పోవడంతోపాటు, స్థలమూ చేజార్చుకొన్నారు. పబ్లిక్ ఇష్యూకు పెట్టిన 20 కోట్లు వృథా అయిపోయాయి. బ్యాంకులు ఇచ్చిన 100 కోట్ల బ్రిడ్జి లోన్లు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. వారు వున్న ఆస్తులు వేలం వేస్తారు.

ధీరుబాయి అంబానీ ఆదర్శంగా, అంత ఎత్తుకు ఎదగాలనుకున్న సచ్‌దేవ బికారిగా మారిపోయాడు. కారు పెట్రోలుకు డబ్బులేక, పదిలీటర్లకు మించి ఒకే సారి పెట్రోలు పట్టించలేని పరిస్థితికి నచ్చేశాడు. అతను మోజు పడి దిగుమతి చేసుకున్న మెర్సిడెజ్ బెంజ్ కారు - కస్టమ్స్ సుంకంగా 40 లక్షలు బాకీ పడి, విడుదల కాక రేవులోనే నిలిచిపోయి వుంది. ఆశాసౌధాలు కుప్పకూలిపోయాయి.

సచ్‌దేవవలె ఎందరో ఇటువంటి దుర్గార్గులు ఇదివరకు చాలా చేశారు. అతడ్ని అదృష్టం వరించలేదు, అంతే!

ఇటువంటి చరిత్రే రాజన్ పిళ్లెది! ఈయన నాలుగేళ్ల క్రితం రాజన్ పిళ్లెతో పరిచయం వుందని చెప్పుకోవడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు గర్వపడేవారు. ఇప్పుడు పిళ్లె పోలీసులను తప్పించుకొని రహస్య జీవితం గడుపుతున్నారు; దొంగలాగా బ్రతుకుతున్నాడు. అతడి పతనానికి కారణమూ దురాశే!

రాజన్‌పిళ్లె బ్రిటానియా కంపెనీకి అధినేత. అందులో అతని వాటా తక్కువే కాని, తెలివితో ఆధిపత్యం సంపాదించాడు. చాలా విలాసవంతమైన జీవితం గడిపాడు. అతడి భార్య వైభవం దేశంలోని ఏ పారిశ్రామిక వేత్త సతిమణి అనుభవించి వుండదు. విశ్రాంతిగా ... తిరిగివాలాడు. నెప్సిపాటియా వంటి బడా పారిశ్రామిక వేత్తలు పిళ్లె స్నేహితులు.

బొంబాయిలో హర్షద్ మెహతా ఇంటిని అనుకొని ఒక ప్యాలెస్ నిర్మించారు. సింగపూర్‌లో పెద్ద భవంతి కట్టారు.

తన కంపెనీ విదేశీ వాటాదారులను మోసంచేశాడన్న నేరంలో సింగపూర్ అతడ్ని దోషిగా ప్రకటించింది. తప్పించుకొని వచ్చి, ఇండియాలో అండర్ గ్రౌండ్ జీవితం కొనసాగిస్తున్నారు. దురదృష్టవంతుడు.

యూనిట్ ట్రస్ట్

2 పేజీ కొరవ

ఏప్రెల్ 27 తేదీ `మంత్లీ ఇన్ కం స్కీం' అంటూ 12 శాతం నెల వడ్డీలతో కొత్త స్కీం రాబోతుంది. ఇది పెన్షనర్స్, వుద్యోగ విరమణ చేసిన వారికి వుద్దేశించి దంటున్నారు. కాని ఈ డబ్బు బ్యాంకుల్లో వేసుకొన్నా ఈ వడ్డీ వస్తుంది. 1996 లో యుటిఐ బ్యాంకు పెట్టి పబ్లిక్ ఇష్యూ రావాలని చూస్తుంది. ఏది ఏమైనా ముందు వెనుకా ఆలోచించి పెట్టుబడి పెట్టడమే ఉత్తమం!

పబ్లిక్ ఇష్యూల పట్ల పిచ్చి తగ్గడం లేదు!

షేర్ మార్కెట్ సంక్షోభంలో వున్నా పబ్లిక్ ఇష్యూల పట్ల ప్రజల పిచ్చి తగ్గడం లేదు. 1995 జనవరి 147, ఫిబ్రవరి 200, మార్చి 173, ఏప్రెల్ 138, పబ్లిక్ ఇష్యూలు ప్రజల వద్ద డబ్బు వసూలు చేయను వచ్చాయి. ఎం.ఎస్.షూస్ పబ్లిక్ ఇష్యూ గొడవ తరువాత మార్కెట్‌లో మాయాజాలం విశదం కావడంతో షేర్ మార్కెట్ కార్యకలాపాలు కొద్దిగా తగ్గాయి. అయితే మే, జూన్ నెలల్లో 16 బాగా స్థిరపడిన పెద్ద కంపెనీలు ఎక్కువ ప్రీమియంతో 14 వందల కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నాయి. టివి పత్రికా ప్రకటనలు చూసి దరఖాస్తు చేసే వినియోగదారులు నష్టపోతున్నారు. ఈ షేర్లు దరఖాస్తు చేసి ఆ సర్టిఫికేట్లు మన చేతికొచ్చే లోగానే మార్కెట్‌లో ఈ షేర్లు తక్కువ ధరకు లభిస్తున్నాయి. 95 సంవత్సరం 2,900 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలతో 53 వేల కోట్ల వసూళ్ల కొరకు గోతి కాడ నక్కల్లా కాచుకొని వున్నాయి. ఇందులో పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగ్ వాళ్లు 8 వేల కోట్లు చిన్నా పెద్దా బ్యాంకులు 7500 కోట్లు పెద్ద ప్రీమియంలో రానున్నాయి. ఏది ఏమైనా 96 పార్లమెంట్ ఎన్నికలు జరిగి స్థిరమైన ప్రభుత్వం ఏర్పడే వరకు షేర్లు కొనుగోలు చేయడమే అనవసరం. మంజూరైన సర్టిఫికేట్లు బీరువాల్లో అలంకారంగా పెట్టుకోవడం మినహా డబ్బు చేసుకోవడానికి పనికిరావు.

ఈ రోజు అలాట్‌మెంట్, రిఫండ్ చేయకుండా కంపెనీల వద్ద ప్రజల డబ్బు 10 వేల కోట్లు మూలుగుతోంది. ఇన్ని తెలిసి ఆలోచించ కుండా పబ్లిక్ ఇష్యూలకు డబ్బు కట్టడం ప్రజలు తగ్గించుకుంటే మంచిది!

సణుగుడు

4 పేజీ కొరవ

సాగించడం అసంభవం. ఈ ప్రాస్య దృష్టి ఈ ఇరుకు బుద్ధి ఈ దుస్సంకల్పం, ఈ దుర్మార్గ వ్యవహార శైలి, ఈ అధికార దుర్వినియోగం దీర్ఘ కాలంలో వూహించ లేని చెడు ఫలితాలను సంప్రాప్తింప జేస్తాయి.

ఈ విషయంలో నైటి నాయుడ్ని తప్పు పట్టలేము. ఓడిపోయిన విచారంలో, కొద్దిలో అవకాశం చేజారిందన్న దుఃఖంలో అతను తొందర పడి వుండవచ్చు. కాని సంయమనంతో ఆలోచించి నిర్ణయం తీసుకో వలసిన మంత్రులు, వున్నతాధికారులు ఒక చిన్న రాజకీయ వాదిని ఓదార్చడానికి ఇంత బరితెగింపు నిర్ణయాలు తీసుకోవడం ధర్మమా? ఉచితమా? ఎన్టీ రామారావు, ఆయన అల్లుళ్లు చాలా తొందర పడుతున్నారు. తమ కుల ద్వేషాన్ని నిస్సిగ్గుగా బయట పెట్టుకుంటున్నారు. ఈ వైఖరి వల్ల నష్టపోయేది వారొక్కరే కాదు - మొత్తం సమాజమే ఆ చేదును అనుభవించ వలసి వుంటుంది. ఆ నిజం వారెంత త్వరగా గ్రహిస్తే అంత మేలు.

50 ఏళ్ల క్రితం

3 పేజీ కొరవ

22వ తేదీ ప్రదర్శితమైన సంగీత `త్యాగరాజు' కృష్ణక విద్వయం తలపెట్టిన కార్యం పోషకుడు, సుహృన్మిత్రుడు అయిన చుండూరి వెంకట రామానుజం శెట్టి గారి ప్రోత్సాహం మూలంగా సఫలమైనది. కృష్ణ కవిద్వయానికి రజత పాత్రలను, త్యాగబ్రహ్మము పాత్రధారి కె.యం. కృష్ణమూర్తి గారికి ప్రత్యేక రజిత పతకమును చుండూరు వెంకట రామానుజ శ్రేష్ఠి గారు బహూకరించిరి.

ప్రదర్శనం సుప్రసిద్ధ గాయనీమణి శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మ గారి ఆధ్వర్యాన జరిగింది. `ఆ జపేశయ్యే సాక్షాత్తు ఈ జపేశయ్య' అని పేర్కొని నటీ నటులందరి అభినయ చాతుర్యమును ఆమె ప్రశంసించింది.

రా.సా.యస్. మాలకొండారెడ్డి గారు (నెల్లూరు పబ్లిక్ ప్రాసిక్యూటర్) కృష్ణమూర్తి గారికి, మ్యూజిక్ అకాడమీ వారు కమలాదేవికి స్వర్ణ పతకముల బహూకరణను ప్రకటించిరి.

ఇది తమిళుల త్యాగబ్రహ్మ గారి తెనుగు కీర్తనలు పాడకూడదన్న తమిళ ఈ సాయ్ ఉద్యమ నిరసన ప్రచారార్థం రచింపబడిన నాటకం. కావున యీ నాటకాన్ని ప్రచారక దృష్ట్యా చూడవలె నంటారు.

హిందూ - ముస్లిం

ఇందుకూరుపేట ఖాదర్ బీబీ అను ముస్లిం యువతి ఆర్య సమాజం ద్వారా సుమతిగా మారి, వైశ్య శ్రీ వులిచి సుబ్రహ్మణ్యం గారిని 20 తేది వివాహమాడెను

(పంచాంగం)

ఏప్రెల్ తిథులు

చైత్రబహుళ

తే 29 శని అమావాస్య రా.గ. 9.51 వ
తే 30 ఆది పాడ్యమి రా.గ. 11.20 వ

మే తిథులు

వైశాఖశుద్ధ

తే 1 సోమ విదియ రా.గ. 1.13 వ
తే 2 మంగళ తదియ రా.గ. 3.15 వ
తే 3 బుధ చవితి రా.గ. 5.21 వ
తే 4 గురు పంచమి పూర్తిగ
తే 5 శుక్ర పంచమి ఉ.గ. 7.00 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.-



ప్రాణం కన్నా నటన ముఖ్యమా?

కాదు కాని వృత్తి పట్ల శివాజీ గౌరవం అదీ!

"పశుంపొన" అనే తమిళ చిత్రంలో 15 రోజుల షూటింగ్ పూర్తి చేసుకొని మైసూరు నుంచి మద్రాసుకు కారులో తిరిగి వస్తున్న శివాజీ గణేశన్‌కు హఠాత్తుగా గుండె నొప్పి వచ్చింది. వెంటనే మద్రాసు అపోలో హాస్పిటల్‌లో చేర్పించారు. శస్త్ర చికిత్స ఎంత త్వరగా చేస్తే అంత మంచిదన్నారు వైద్య నిపుణులు. శివాజీ సరే అన్నారు. ఐతే, ఆ చిత్రం కోసం పెంచిన మీసం, గెడ్డాలను తీసివేయనన్నారు. "డైరెక్టర్ భారతీరాజా చిత్రం కోసం పెంచాను. ఆ 'పశుంపన్' చిత్రం షూటింగ్ అంతా అయిపోయినట్లే. కాని, ఎక్కడో ఒకటో అరో బిట్లు మిగిలిపోయి వుండొచ్చు. ఇప్పుడు నా మీసం గెడ్డం తీసేస్తే కంటిన్యూటీ పోతుంది. కొత్తగా నా ముఖం క్లోజప్ ఏదైనా తీయాల్సొస్తే, చండాలంగా వుంటుంది. అందుచేత, డైరెక్టర్ అనుమతి లేనిదే నేను మీసం, గెడ్డం తీయను" అని నిష్కర్షగా చెప్పేశారు. భారతీరాజా పర్సనల్ పనిమీద ఏదో ఊరికి వెళ్లారు. అందుచేత, ఆయన వచ్చేవరకు ఆగడమెందుకని గెడ్డం, మీసం తొలగించకుండా శివాజీకి ఆపరేషన్ సర్జన్‌లు విజయవంతంగా చేశారు. మర్నాడు మద్రాసుకు వచ్చిన భారతీరాజాకు ఈ సంగతి తెలిసింది. అపోలో హాస్పిటల్‌కు వెళ్ళి శివాజీ గణేశన్‌ను చూడగానే "ఏమిటండీ? మీకన్నా షూటింగ్ ముఖ్యమా?" అన్నారు బొంగురుపోయిన కంఠంతో. కంటిన్యూటీ కోసం మీసం గెడ్డం ఉంచాను. డైరెక్టర్ చెప్పనిదే నేనలా తీసివేయగలను. వృత్తికి నేనిచ్చే గౌరవం అది అన్నారు శివాజీ హీనస్వరంతో. ఇంతటి గొప్ప నటుడ్ని ఎక్కడ చూడగలం? ప్రాణం కన్నా నటన ముఖ్యమా? అన్నారు భారతీరాజా.

మద్రాసు సినిమా వార్తలు

హనీమూన్‌కు ఆటంకం

"హనీమూన్‌కు మేము అంతరాయం కల్గించలేదుగాని, నవ దంపతులు సంగీత దర్శకుడు రెహమాన్‌కు, ఆయన భార్యకు జ్ఞాపకం చేసి వచ్చాం" అంది సుహాసిని. భర్త మణిరత్నంతో ఈమె ఇటీవ కొడైక్కనాల్‌కు వెళ్లింది. "ఇందిరా-చిత్రం షూటింగ్ ముగిసిన సందర్భంలో నాకు రిలాక్సేషన్; బొంబాయి- సినిమా టెన్షన్‌తో మా ఆయన మణిరత్నంకు కాస్త విశ్రాంతి; మా బాబుకు ఆటవిడుపు. కాని, నేను డైరెక్ట్ చేసిన 'ఇందిరా' చిత్రానికి రీ రికార్డింగ్ జరగాలిగా? కొడైక్కనాల్‌లో రెహమాన్ దంపతులు బస చేసిన స్టార్ హోటల్‌కి వెళ్లాం. భార్యతో అలా షికారుకని బయలుదేరబోయిన రెహమాన్ రిసెప్షన్ దగ్గర మమ్మల్ని చూసి ముందు తెల్లబోయాడు. నేను ఏమీ చెప్పడానికి ముందే మద్రాసుకు రాగానే ముందు మా 'ఇందిర' చిత్రం రికార్డింగ్ పనే. గారంటే మేడమ్! అన్నారు అంది సుహాసిని.

నిర్మాత అయిన 'విగ్గు'ల తయారీదారు

ఈ చిత్ర ప్రపంచంలో ఏ క్షణాన ఎవరు నిర్మాతలు అయిపోతారో ఊహించడం కష్టం. నటీ నటులకు విగ్గులు తయారుచేసే ఒక ఆసామి హఠాత్తుగా నిర్మాత అయిపోయాడు. ఆయనెక్కువగా కమలహసన్‌కు విగ్గులు తయారు చేసేవాడు. అందుచేత, ఆయన చిత్రంలో కమల్‌హసన్ ఉచితంగానే నటించడానికి ఒప్పుకున్నారు. ఈ చిత్రానికి దేవా సంగీత దర్శకుడు.

రషీదాగా 'సిల్క్‌స్మిత'

నిర్మాతలలో చాలా మంది దృష్టి సంచలనం కలిగించే వార్తల పై పడింది. కేరళలో గుప్పుమన్న- విదేశాలకు రాకెట్ రహస్యాల విక్రయం త్వరలో తెరకెక్క బోతోంది. 'ప్రతినిధి' పేరుతో మలయాళ చిత్రంగా

(కొరవ 11 పేజీలో)



మంత్రాలమర్రిచెట్టు చిత్రంలో రాజ్‌కుమార్, యమున

కమల్ ప్రక్కన ఛాన్సు-మీనా ఎదురుచూపు!

"ఇంతవరకు నేనెవర్నీ నోరు తెరచి వేషం అడగలేదు. నన్ను వెతుక్కుంటూ వచ్చిన వేషాలనే వేశాను. ఐతే, ఇటీవల ఒకే ఒక హీరోను వేషం అడిగాను. ఆయనెవరో చెప్పుకోండి చూద్దాం!" అంది మీనా. కాస్సేపాగి ఆమే చెప్పింది. ఇంకెవరు కమలహాసన్‌గారే. ఆయన పక్కన ఇంతవరకు నేను హీరోయన్‌గా నటించలేదు. ఆ విషయమే ఆయనతో అన్నాను. దానికాయన "తప్పకుండా. మనిద్దరికి తగ్గ స్టోరీ దొరకాలి ముందు. దృష్టిలో ఉంచుకుంటాను. అన్నారు. పరవశించి పోయాను. ఆయన దగ్గర్నుంచి ఎప్పుడు పిలుపు వస్తుందా? అని ఎదురు చూస్తుంటాను" అంది మీనా.

కమల్‌హసన్ సొంత చిత్రంలో అర్జున్

"కమల్‌హసన్ వంటి గ్రేట్ ఆర్టిస్ట్‌తో కలిసి ఒక చిత్రంలో నటించడమంటే పూర్వ జన్మ సుకృతం కాదా?" అన్నారు అర్జున్. కాస్సేపాగి వివరాలు ఆయనే చెప్పారు. తెలుగు చిత్రమే. పేరు "ద్రోహి" పదేళ్ళ అబ్బాయికి తండ్రిగా నటిస్తున్నాను. నాకు జోడి లేదు. మే, జూన్, జూలైలో షూటింగ్ అయిపోతుందన్నారాయన. ఆ తర్వాత ఆయన ఒక హిందీ చిత్రంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తూ, దర్శకత్వం వహిస్తారట. సరసన మాధురీ దీక్షిత్ నాయిక.

అన్ని హంగులు అందంగా అమరిన

భలే బుల్లోడు!

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

కథ మంచి మెలికలతో మెచ్చుకో తగ్గ మలపులతో సరదాగా సాగుతుంది. మనసును రంజింప జేసే శృంగారం మిళితమై వుంది. సస్పెన్సుంది; విజినీ వుంది; పసిపిల్లలు మానసిక స్థితి గతుల వివరణ వుంది; హాస్య రసమూ కొద్దిగా వుంది. ఈ అంశాలన్నింటినీ తగిన మోతాదులో దర్శకుడు శరత్ అమర్చి చిత్రాన్ని వినోద భరితంగా రూపొందించాడు.

కృష్ణవరప్రసాద్‌కు (జగపతి బాబు) ఆడ వారంటే అసహ్యం. అందుకు కారణం అతని అన్నను, వదిన జయంతి (జయసుధ) చంపిందని అతని నమ్మకం. అతని నమ్మకాన్ని దృఢ పరుస్తూ కోర్టు హత్యా నేరం క్రింద జయంతికి జైలు శిక్ష విధిస్తుంది.

కృష్ణవరప్రసాద్ బ్రహ్మచారిగా వుంటూ బ్రహ్మచారి దేవుడైన ఆంజనేయ స్వామికి భక్త పరమాణువుగా నిలుస్తాడు. జైల్లో వున్న జయంతి తన బిడ్డ చిన్నను (విజి) ఆ జైల్లో పనిచేస్తున్న శాంతమ్మ (నిర్మల) కిచ్చి పెంచమని కోరుతుంది. తన జీవిత విశేషాన్ని శాంతమ్మకు చెప్పుకుంటుంది. కొన్ని రోజుల తర్వాత దూరంగా ఒక బెంచీ మీద కూర్చొని వున్న కృష్ణ ప్రసాద్‌ను చూపి అతనే మీ నాన్న నువ్వు ఆయన వద్దకు వెళ్లు అని చెప్పి చిన్నను అతని వద్దకు పంపుతుంది శాంతమ్మ. చిన్న, కృష్ణవరప్రసాద్‌ను చేరుకుంటాడు. నాన్నా అంటాడు. పోరా దూరంగా అంటాడు కృష్ణ ప్రసాద్. ఎంత కసిరి కొట్టినా చిన్న అతని పంచనే పడుంటాడు. దాంతో కృష్ణ వర ప్రసాద్ చిన్నను ఆదరించక తప్పలేదు.

ఇది యిలా వుండగా బ్రహ్మచారిగా వున్న కృష్ణ వరప్రసాద్‌ను ఆట పట్టించేందుకు రాధ (సౌందర్య) అనే కాలేజి అమ్మాయి తన స్నేహితురాళ్లతో రంగ ప్రవేశం చేస్తుంది. అతన్ని ప్రేమించి నట్టు నటిస్తుంది. ఆ నటన నిజమైన ఘటనగా మారి కృష్ణ వర ప్రసాద్‌తో పెళ్ళికి సిద్ధమవుతుంది. అందుకు బ్రహ్మచారి అంగీకరించక పోవటంతో రాధ ఆత్మహత్యకు పూనుకుంటుంది. అప్పటికీ బ్రహ్మచారి చలించడు. అప్పుడు ఆంజనేయ స్వామి ప్రత్యక్షమై రాధను పెళ్ళి చేసుకో మంటాడు. రాధ, కృష్ణ వరప్రసాద్‌ల పెళ్ళి జరిగి పోతుంది. పెళ్లయిన తర్వాత కృష్ణ వరప్రసాద్ చిన్న అనే కొడుకు వున్నాడని రాధకు తెలుస్తుంది. దాంతో పడకటింటిలో కృష్ణ వర ప్రసాద్‌కు నానా యిబ్బందులు కలి గిస్తుంది. చిన్న తన కొడుకు కాదని కృష్ణ వరప్రసాద్ అతి కష్టం మీద నిరూపించు కుంటాడు. చివరన జయంతి నిరపరాధని తెలుస్తుంది. జైలు నుంచి విడుదలవుతుంది. [illegible]

(కొరవ 11 పేజీలో)

సుబేదారుపేట రోడ్డులో పెట్రోలు బంక్ ప్రక్కనున్న విజయలత షాపింగ్ కాంప్లెక్స్ (కాథలిక్ బ్యాంక్ వున్న పిరియాస్ బిల్డింగు)

బాడుగకు ఇవ్వబడును

పైన రెండవ అంతస్తు దాదాపు 3000 చ.అ. విస్తీర్ణము. కట్టించి బాడుగకు ఆఫీసులకు గాని, కంపెనీలకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి

కె. రాజకుమార్

15/294 సుబేదారుపేట నెల్లూరు ఫోన్: 25599

జమీన్‌రైతు

ప్రకటన రేటు

కాలం సెంటీమీటరు	రూ.	18/-
లోపల 1/2 పేజీ	రూ.	1710/-
మొదటి 1/2 పేజీ	రూ.	3420/-
ఆఖరు 1/2 పేజీ	రూ.	2565/-
Top - Box	రూ.	360/-

చందా పెంచలేదు:

సంవత్సర చందా	రూ.	100/-
1/2 సం. చందా	రూ.	50/-

చందాదారులకు జ్ఞాపకం:
ఏప్రెల్ 1 తేది నుండి చెల్లించ వలసిన చందా ఇదే చందా కార్డు అనుకొని దయచేసి వెంటనే **M.O./ D.D.** ద్వారా పంపి పత్రిక నిర్వహణకు సహాయపడ ప్రార్థన

- మేనేజర్

నన్నయ్య ఒక పద్యం చెప్పిన భావం తిమ్మయ్య ఒక పదంలో చెప్పేశాడు!

ప్రజాసామాన్యానికి సామ్యం ద్విపదభారతం వైశిష్ట్యం!

(గత వారం కొరవ)

ఇక ఉమాలక కల్పనలు పరిశీలిస్తే కవితయ భారతంలో చేని కొన్ని సన్నివేశాలు సంభాషణలు ద్విపద భారత గ్రంథకర్తలు తమ గ్రంథంలో ప్రవేశ పెట్టారు. నన్నయ్య భారత సముద్ర మధన వృత్తాంతముక ద్రావిన తలకథలో హాతాత్తుగా తెల్పబడింది. తిమ్మయ్య ఈ సముద్ర మధన వృత్తాంతాన్ని ఒక మనోరంజక రమణీయ కావ్యంగా తీర్చిదిద్దాడు. సముద్ర మధన వృత్తాంతానికి పూర్వ రంగంగా దుర్వాస శాప వృత్తాంతాన్ని తిమ్మయ్య ప్రవేశ పెట్టినాడు. దీనివల్ల అమర లోక పతనం. దేవతలు బ్రహ్మ వద్దకు వెళ్లుట. విష్ణు సందర్శనం బృహస్పతి రాయభారం అనే అంశాలు సమయోచితంగా కల్పించి కథకు రక్తిని కల్పించారు. ఐరావతం ఎక్కి భూలోక నికి వచ్చిన ఇంద్రుని దుర్వాసుడు గౌరవించి పూలదండ పేశాడు. దానిని ఇంద్రుడు ఐరావతం మెడలో వేయగా అది తుమ్మెదల రొదకు దండను ధ్వంసం చేసింది. దానికి కోపగించిన దుర్వాసుడు ఇంద్రుని సంపదలు సముద్రపాలు అగుగాక అని శపించాడు. సర్వ సంపదలు కోల్పోయిన ఇంద్రుడు దేవతలలో బ్రహ్మను ఆశ్రయించి విష్ణు సందర్శనం చేశాడు. విష్ణువు సముద్ర మధనం చేయమన్నాడు. సముద్ర మధనా నికి రాక్షసుల సహాయం అవసరం గనుక బృహస్పతిని రాక్షసుల వద్దకు రాయభారంగా పంపాడు.

"తోయధి మథియింప దొరుకు సమృతము ఆయమృతము ద్రావినంతనే మనము చావును దెవులును జరమును నెవ్వి భావింపగా రాక భాసిల్ల గలము మిరెల్ల ఈ కార్యమునకు తోడరుడు" అని ఆ జన్మ విరోధులైన రాక్షసులను శ్రోవలోనికి తెచ్చుటలో బృహస్పతి నెరపిన రాయభారాన్ని ఒక కార్యవాది చేసి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ సందర్భాన బృహస్పతి ప్రదర్శించిన ఓర్పు నేర్పు ఆతడు రాక్షసులతో చేసిన ఉపన్యాసములో తిమ్మయ్య చక్కని లోకజ్ఞత. వాక్య నిపుణత కార్య నిర్వహణా సామర్థ్యము ప్రదర్శించుట ప్రశంసనీయం.

పాండు రాజు వేటకేగిన సందర్భంలో నన్నయ్య "మృగయావ్యస నంబునవదివి" అని సూచనా ప్రాయంగా చెప్పిన విషయాన్ని తిమ్మయ్య పాండు రాజు వేట కేగిన సందర్భాన్ని కొంత విపులీకరించి ఎరుకలు ఆటవికులు పచ్చి పాండు రాజుకు భక్తితో నమస్కరించి అరణ్యంలోని క్రూర మృగాల చేష్టలను వివరం చేస్తూ పాండు రాజు వేటకు ఎగుటకు కార ణము కల్పించి విస్తరించుట ఇందలి వేట వర్ణన 75 ద్విపదలలో విస్తరించి మన చరిత్ర వేట వర్ణనతో సామ్యము కల్పించి ప్రబంధత్వాన్ని రూపొందిం చారు. ఇక కవితయ భారతాన్ని ద్విపద భారత కవులు అనుకరించిన సన్నివేశాలు పరిశీలిస్తే దుష్యంత చరిత్రలో శకుంతల దుష్యంతుని కడకే గినపుడు రాజు అబద్ధమాడ తగదని సత్య వాక్యానికున్న ప్రాముఖ్యాన్ని తెల్పుతూ నన్నయ్య "తత్ప్రుత్ర శతంబు కంటె ఒక సూనృత వాక్యము మేలు చూడగన్" అని చెప్పగా దీనిని అనుక రిస్తూ తిమ్మయ్య "ఆ సుతశతంబు నందు కంటె వానిగా ఒక సత్యవచనంబు మేలు" అని భావ గమనాన్ని యథాతథంగా అనుకరించారు. ఈ అనుకరణలో సంస్కృత కావ్యానుకరణ ప్రబంధ కావ్యాను కరణయు కూడ గలదు. శకున్తలో పాఖ్యానంలో దుష్యంతుడు కణ్వాశ్రమ మృగాన్ని

ద్విపదభారతం
డాక్టర్ ఉడాలి
నరసింహశాస్త్రి

చూచి బాణ ప్రయోగం చేయగా మహర్షులు ఇది ఆశ్రమ మృగము చంప వద్దన్నారు. ఈ సందర్భంలో తిమ్మయ కాళిదాస శకున్తలములోని "ఆర్త త్రాణాయ వ: శస్త్ర: న్రహర్తుమనాగసి" అన్న భావాన్ని అనుకరిస్తూ "ధూర్తుల తెగటార్చి దొడరు నీ బలిమి యార్తుల రక్షింప నందుం గాదె" అన్నారు. అలాగే ద్రౌపదీ స్వయంవరంలో దృష్టద్యుమ్నుడు రాకుమారుల పరిచయం చేయు సందర్భాన్ని "మలయ జగంధి ఈ మత్స్యేశుడాయు మలవడ ముత్యాల హారముల్ వైచి" అను పద్య భావచ్ఛాయకు "వెలది ఐరావత ద్విపకుంభకుచ కుంభసంభావ వీచిదధీశ్వరుని గొలుతా" అను శృంగార నైషధములోని దమయన్తి స్వయంవర సన్నివేశాన్ని తిమ్మయ్య అనుకరించాడు. దీనివల్ల తిమ్మయ్యకు గల సంస్కృత నాటక లక్షణ జ్ఞానం ఆంధ్ర ప్రబంధ రచనా ప్రావీణ్యం వ్యక్తమౌతుంది. కవితయ భారతాన్ని ద్విపద కవులు సంగ్రహించిన తీరు పరిశీలిద్దాం. తిక్కన ద్రౌపది కృష్ణునితో తన భంగపాట్లు చెప్పుకొనే సన్నివేశం ద్రౌపది మనోవేదనకు అద్దంపడుతూ 18 పద్యా లలో వర్ణించగా తిమ్మయ్య అందలి ముఖ్యాంశాలు మాత్రమే గ్రహించి "ఆలి బట్టిన దైత్య హరియించె రాముడాలగు తలపోయ రకట పాండవులు" అని తిక్కన తెలుపని క్రొత్త విషయం చెప్పారు. కుంతీ దేవి కుమారుని పాండినపుడు పొందిన ఆవేదన నన్నయ్య ఒక సీస పద్యంలో వర్ణించగా తిమ్మయ్య దానిని ఒక చిన్న వాక్యంలో. "మూగ కన్న కలయమ్మె" అని సంగ్రహించి ఆమె దయనీయ స్థితికి అద్దం పట్టినారు. ఇక అన్యధాకరణలో వికల్పయ్య పోతన పద్యాలకు విద్యార్థ్యాసానికి రాగా నన్నయ్య "నిషాదుగా నెఱగి శిష్యుగా స్వీకరించ నన్నారు" కాని తిమ్మయ్య ఈ ఘట్టంలో రాకుమారులకు ద్రోణుడు విద్యార్థ్యాసం గఱపు సమయమున ఏకలవ్యుడు వచ్చినట్లు చిత్రించి "హీన జన్ముల కేల ఈ విద్య హని పుట్టెడు వీనిని ఏపేద్రోణ" అని నిరాకరించినట్లు అన్యధాకరణం చేసారు. దీనివల్ల గురువు ఆదర్శంగా ఉండాల గనుక విద్యార్థులే అతనిని నిషేధించ నున్నట్లు అన్యధాకరణ చేసి ద్రోణుడి యొక్క పాత్రకు వైచిత్యము కల్పించుటలో ద్విపద కవుల కాలం నాటికి సాంఘిక పరిణామము ఊహింప వచ్చును.

వ్యాస భారత క్లిష్ట విషయ లను కవిత్రయం వారు పరిహరిం చినట్లు ద్విపద భారత కవిత్రయం గూడ కొన్నింటిని పరిహరించారు. అరణ్య పర్వంలో ఎఱ్ఱన ధర్మ వ్యాధుని చరితను ఎనిమిది శిరికలలో తెలుపగా సోమన కౌశికుడు ధర్మ వ్యాధుని వద్దకు వెళ్లుట ధర్మ వ్యాధుడు కౌశికునకు అహింసా స్వరూపము చెప్పుట అను విషయాలు మాత్రమే గ్రహించి తక్కిన విషయాలు పరిహరించినారు. ఆంధ్ర మహా భారత శాంతి అనుశాసనిక అశ్వమేధ పర్వాలలో యుద్ధానంతరం భీష్ముడు చేసిన ధర్మ ప్రసంగం తిక్కన ఆరు ఆశ్వాసాలలో చేయగా సోమన దానిని 4 ఆశ్వాసాలకు కుదించెను. ధర్మ ప్రసంగాలు, వేదాంత విషయాలు, వర్ణాశ్రమ ధర్మాలు సామాన్య జనుల అవసరం కానందున సోమన వాటిని పరిహరించెను.

ద్విపద భారత కవులలో లోక వృత్త పరిశీలన ప్రాముఖ్యం వహించింది కణ్వుడు శకున్తలను అత్తగారింటికి పంపు సందర్భాన రాజమర్యాదలు కౌరవ పాండవులను భీష్ముడు చేసే విద్యారంభ సమయంలో ఇచ్చిన గురు దక్షిణ చేసిన వినాయక పూజలు, ద్రౌపది వస్త్రాపహరణ సమయాన కృష్ణ మహిమచే పర్వత రాసులైన చీరలను వెలిపట్టు, జిలుగు, తమ్మి విరుల చీరలుగా పల్లించుట, విదురుడు కృష్ణ నికిచ్చే అతిథ్యములో ఆంధ్రుల భోజన వంట కాల మేపాలు స్వయంవర సభలో ద్రౌపదికి చేసిన అలంకర ణలోని అలంకార సామగ్రి ఇవ్వియు నాటి సాంఘిక ఆచారాలకు దర్పణాలు ఇక వీరి పద ప్రయోగాది విషయాలు పరిశీలిస్తే మనోపేత, తపోన్నత మున్నగు సకారాంత పదాలను అకారాంతాలుగా గ్రహించి గుణ సంధి చేసియున్నారు. మధ్యమ పురుష ఇకార సంధిని వికల్పంగా గ్రహించారు. స్త్రీ వాచక తత్సమ పంబోధనాంతాలకు సంధి లేక పోయినా సంధి చేసారు. ధర్మజుకు మున్నగు చోట్ల సుగాగమంచేని సష్టవాదారు. వాక్య మధ్యలో విసంధి చేసిన ప్రయోగాలు చాలా ఉన్నాయి.



అనిల్ బుక్ సెంటర్ నరస్తాపి నిలయం ప్రారంభోత్సవ సభలో వాకాటి సెంచలురెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, సిని సుబ్బరాయులు శెట్టి, వాను.

ద్విపదలో ఇంద్ర సూర్య గణాలే గాక లయ విన్యాసాన్ని గుర్తు పెట్టుకొని ఇంద్ర గణ స్థానాలలో మాత్రాంబ్య నరిచే చంద్ర గణాలు ప్రయోగించారు. ప్రాస యతిని దోషంగా వాడారు. కళ్యాణ మాట భూతమాటలు మున్నగు వైరి మాసాలు వాడారు. ద్వంద్వ సమాసాలో విలక్షణమైన వుపదాన్వం చేసారు.

ఎల్లెరువు, కరము వేయుట, నిచ్చల్లు, గత పడ్డవారు, గడి కంపె చాడెలు, తావు కూళలు, రెండు వేల వాల్కల శాస్తి మున్నగు విశిష్ట పదాలు తమ కాలంలో వ్యవహారములో ఉన్నట్లు సృష్టించేశారు. "నక్క చిక్కలు" "కొఱ్ఱు మ్రింగిన యట్లు" "నూరి వెంట సూత్రము సాచినట్లు" మున్నగు దేశియ పద బంధాలు పలుకుబళ్ళు ఉపయోగించి యున్నారు.

ఇక ద్విపద కవిత్రయ స్థానంలో బాల సరస్వతికి పెద్ద స్థానం లేదు అతని కవిత్వం పేలవమని సంస్కృత సాహిత్యాన్ని దేశ రచనలలో మలచే జ్ఞానం లేదని తిమ్మయ వద్ద ఉమ్ము పోక్కెకి కవిత్వం నేర్పినాడని సభాపర్వ రచన ప్రయోజన రహిత భావాలు చూచి తిమ్మయ సభాపర్వంతోనే అతనిని భారత రచన నుండి విరమింప చేసాడని విమర్శ కలదు.

మొత్తం మీద ద్విపద భారతం కవిత్రయ భారతానికి కేవలం అనుకరణ కాకుండ మార్గ కవితా మార్గములు నెదురొడ్డి తెలుతెల్లము జాను తెనుగులో దేశి రచనగా వెలయించి ప్రజాసామాన్యమునకు భారత బర్ధ నిరూపితార్థమును సులభ శైలిలో అందించుటలో కృతస్పాతులై ద్విపద భారతానికి ప్రబంధ తామ్రపత్ర నాపాదించుటలో కృత కృత్యులయ్యా రనడం అతిశయోక్తి కాదు.

(కొరవ పై వారం)

జనవాణి

3 పేజి కొరవ

వెలువడిన తరువాత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ చనిపోవడం, మరికొన్ని సెలవులు రావడంతో బ్యాంకులు, పోస్టాఫీసులు వారం రోజుల పాటు పనిచేయ లేదు. ఇప్పుడేమో ఆఖరు తేది ముంచుకొచ్చి నిలిచింది. జిల్లా నలుమూలల వుండే విద్యార్థులు బ్యాంకులలో డిడిలు తీసుకొని కౌంటర్ సెంటర్ వుండే పల్లెపాడు గ్రామానికి పోయేసరికి పుణ్యకాలం కాస్త సరిపోయింది. ఇంతలో ఇంటర్మీడియట్ సైనల్ కూడా వ్రాసిన విద్యార్థులు కూడా పరీక్షలు రాయను అర్హులనేసరికి రద్ది మరింత పెరిగింది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం విచారించి మూడేళ్ల తరువాత నిర్వహిస్తు ఈ పోటి పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగించాలి.

సీతారాంపురం -ఇ. గోపీనాథ్

పోస్టల్ శాఖ తీరు

పోస్టల్ శాఖ తీరును ఎంత దుయ్య పట్టినా తక్కువే అవుతుంది. శనివారం రావల్సిన 'జమ్మిగైతు' పత్రిక సోమ, మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో ఏదో ఒక రోజు వచ్చి చేరుతోంది. ఇదేమిటయ్యా అని పోస్టుమెన్‌ను అడిగితే నాస్తి శబ్దం. పత్రిక చదవాలన్న అభిమానం చంపుకో లేక నెల్లూరుకు వస్తున్న వారి చేత తెప్పించు కోవాల్సి వస్తుంది. పోస్టల్ శాఖ బట్వాడా విధానం ఇంత అధ్వాన్నంగా తయారైన సరిదిద్దే నాధుడే లేరు.

నాగమాంబాపురం -కె.ఎల్.కె. శర్మ

జిల్లా ప్రాచీన చరిత్రను పుస్తకంగా తేవాలి!

జమ్మిగైతు పత్రికలో ధారావాహికంగా నెల్లూరు జిల్లా పురాతన చరిత్ర పై వ్యాసాలు వ్రాసిన పురావస్తు శాఖాధికారి సాయి భక్త కేశవ గారికి, వాటిని సీరియల్‌గా ప్రచురించిన మీకు అభినందనలు. జిల్లా పురాతన చరిత్ర పై ఒక బుక్‌లెట్ తీసుకు రావడానికి ఈ వ్యాసాలు ఎంతగానో పుపకరిస్తాయి. ఈ వివరాలకు జిల్లాలోని దర్శనీయ స్థలాల ఫోటోలతో కూడిన ఫోటోలు జత కూర్చి ఒక పుస్తకం వెలువరిస్తే భావి తరాలకు ఉపయోగ పడుతుంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ అర్జుకతను

నయస్తున్న ఇంటాక్ సంస్థ కృషి చేయాలి. ఈ సంస్థ సభ్యులైన ఎస్. ఎస్. కృష్ణమూర్తి, పివి రామచంద్రారావులు జిల్లా చరిత్ర పై ఇది వరకే ఒక సంక్షిప్త పత్రాన్ని తయారు చేసి వున్నారు. ఇది ఇంటాక్ స్థాయిలో నిదురించే కన్నా జిల్లా ప్రజానీకానికి పుస్తక రూపంలో దర్శన భాగ్యం అవసరం. ఇంటాక్, జిల్లా పురావస్తు శాఖ, జిల్లా సమాచార శాఖ, సాంస్కృతిక మండలి తమ నిధులతో సంయుక్తంగా ఈ ముద్రణ చేపట్టాలి. ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ 18), ప్రపంచ సాంస్కృతిక వారసత్వ వారోత్సవాలు (నవంబర్ 19) వుత్సవాలను ప్రభుత్వం మొక్కుబడిగా జరుపుతుంది. దీనికన్నా జిల్లా చరిత్ర పై అవగాహన, విషయ ఎంతేన కల్పించే యీ చిరుపొత్త ముద్రణ చేపట్టడం సంభాష్యం. ఇది మన సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహద పడుతుంది.

విశాఖపట్నం -ఎం. రామ్మూర్తి

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

అల్లూరు, ఉదయగిరి, గూడూరు, రాపూరు ఎమ్మెల్యేలు జె.సి. ఎం.ఆర్. నాయక్, ఐ.టి.పి. సి.ఇ.పి. బ్రహ్మేంద్ర రావు పంచాయితీ రాజ్ ఎస్.ఇ. వి. వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్ణ మద్య నిషేధానికి నిరసన! ప్రభుత్వం అసంపూర్ణ మద్య పాన నిషేధాన్ని విధించడం పట్ల బ్రాందీ షాపుల వ్యతిరేక ఐక్య కార్యాచరణ కమిటీ నిరసన వ్యక్తం చేస్తోంది. మద్య నిషేదం నుండి 3 స్టార్, 5 స్టార్ మినహాయించడం, కల్లు పట్ల వుదాసీనత, విదేశీయుడు, సైనికులు, డాక్టర్ సర్టిఫికెట్ వున్న వారికి రాయితీలు ఇవ్వడాన్ని నిరసిస్తుంది. ఈ విధానాల పై దశ వారీ ఆందోళన ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తున్నట్లు గంధవరపు సేతురామ రెడ్డి గారు తెలియ జేస్తున్నారు.

రాష్ట్ర వకీలు గుమాస్తాల సంఘ సమావేశం!

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వకీలు గుమాస్తాల సమాఖ్య సర్వ సభ్య సమావేశం మే 27 తేదీ ఆంధ్ర సభ హాలులో జరుగుతుంది. జిల్లా జడ్జి ఎల్. అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేసే సమావేశానికి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంటి నాగేశ్వర రావు అధ్యక్షత వహిస్తారు. నెల్లూరు పట్టణ సంఘానికి 20 ఏళ్ల నుండి అధ్యక్షునిగా వున్న జి. సత్యనారాయణను ఈ సందర్భంగా సన్మానిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వకీలు గుమాస్తాల సమస్యల గూర్చి చర్చిస్తారని గుళ్ళపల్లి సత్యనారాయణ, అన్నపరం సత్యనారాయణ గారలు తెలుపుతున్నారు.

ఆది శంకరుని జయంతి

జగద్గురు ఆది శంకరుని జయంత్యుత్సవాలను పినాకినీ విద్యా పీఠం మే 4 తేదీ నుండి 8 వరకు టి.వి.ఎస్. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తుంది. మూడు రోజుల పాటు వుదయం పూట వేద పారాయణ శ్రీదేవి, శివ, విష్ణు అభిషేక సహస్ర నామ పూజలు జరుగుతాయి. సాయంకాలం ఆధ్యాత్మిక ఉపన్యాసా లుంటాయి. 4 తేదీ 'శ్రీ శంకరుల ఆత్మ బోధ' అంశంపై గలపావులూరు కామేశ్వర రావు, 5 తేదీ జగద్గురు శంకరుల విశిష్టతను విశ్వనాథ శ్రౌతులు, 6, 7, 8 తేదీల్లో అవతార ప్రయోజనాలు, సూత్ర భాష్యాలు, ఉపనిషత్ ప్రస్థానీయ ఆకెళ్ళ సీతారామ శాస్త్రి వివరిస్తారు. భక్తి పరులను తరలి రమ్మంటున్నారు స్వయంపాకుల శ్రీనివాసులు.

ముస్లింలకుఉచిత ఖత్నా

సింహపురి మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం బాలురకు ఉచిత వడుగులు (ఖత్నా) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 30 తేదీ జండావీధిలోని ఫి.ఎస్.ఎం. హై స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతుంది. వడుగులు చేయించు కోదలచిన వారు ఖాసిం బాషా, అమీనియా మసీదు ఎదురు, కోట మిట్ట నెల్లూరు వారిని సంప్రదించవచ్చును.

ఖాళీ కుండలతో ప్రదర్శన

టౌన్‌లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని డి.వై.ఎఫ్.ఐ. ఖాళీ కుండలు ప్రదర్శన నిర్వహించింది. గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ప్రదర్శన ట్రంకురోడ్డు మీదుగా మునిసిపాలిటీ కార్యాలయానికి చేరుకొంది. ఛేర్మన్ వివేకానంద రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ప్రదర్శనకు డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి ఎం. మోహన రావు నాయకత్వం వహించారు.

సాయిబాబా మందిరంలో వివేకాకు సన్మానం!

సాయిబాబా మందిరంలో 23 తేదీ మున్సిపల్ ఛేర్మన్ ఆనం వివేకానంద రెడ్డిని సాయిభక్త మండలి ఘనంగా సన్మానించింది. స్వతంత్ర పార్కు వద్ద నుండి మేళతాళాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోనికి తీసుకెళ్లారు. ప్రత్యేక పూజల అనంతరం పల్లకీ సేవ జరిగింది. స్వామి వారి పల్లకిని ఆనం వివేకానంద రెడ్డి స్వయంగా తన భుజాల పై వుంచుకొని మోసారు. అనంతరం జరిగిన అభినందన సభకు సాయిభక్త మండలి అధ్యక్షుడు శ్రీ ఎ.వి. కృష్ణారెడ్డి అధ్యక్షించారు. సాయిభక్త మండలి కార్యదర్శి శ్రీ పత్రి రమేష్ బాబు, కోశాధికారి శ్రీ మన్నెం అమర నాథ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పి. సుధాకర రావు, ఎ. శ్యామసుందర రెడ్డి, జి. సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివేకా అభినందన సభ!

టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ ఎసినగర్ మునిసిపల్ హై స్కూల్ వద్ద ఛేర్మన్ వివేకానంద రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేసింది. తనను ముందుగా కౌన్సిలర్‌ను చేసి రాజకీయాల్లో వచ్చేటట్లు చేసిన ఎసినగర్ వాసులను మరవ లేనని వివేకానంద రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు కూడా పాల్గొన్నారు. సభానంతరం అరుణమ్మ వివేకాకు ఉపాహార విందు ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటింది.

సమీక్ష

9 పేజీ కొరవ

మవుతుంది. ఎం.డి. సుందర్ వ్రాసిన కథ ఇది.

ఒక గురువు-ఒక శిష్యుడు

- 'రసిక'

పబ్లిక్ పరీక్షలే కదా ఇవి
పబ్లిక్‌గా ప్రశ్నపత్రాల నమ్మి
లాభం గడిస్తే తప్పేమిటన్న ఊహాగానాలు
శుభ్రంగా అంత పని చేసి పట్టుబడి
కట కటాలను లెక్క పెట్టుతున్నారు
ఓ విద్యాధికుడైన ప్రధానోపాధ్యాయుడు-

* * *

'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అన్న తిలక్ పలుకుతో
స్ఫూర్తి పొంది, దాన్ని మరింత విస్తరించి
'కాపీకొట్టడం నాజన్మహక్కు' అని బాహాటంగా ప్రకటించి ఆ
హక్కును, తన 'భవిష్యత్తు'ను
అడ్డు నిలిచిన ఓ ఉపాధ్యాయుణ్ని
అమాంతం చంపేసి, చెఱసాల పాలై
'కూడు - గుడ్డ-గూడు'లకు అవస్థలేకుండా
ఏర్పాటు చేసుకొన్నాడొక దీర్ఘదర్శి విద్యార్థి-

* * *

ఈనాటి విద్యారంగానికి
ఈనాటి పరీక్షావ్యవస్థకు
ఆ గురువు, ఈ శిష్యుడూ
వీళ్లేకదా ఎన్నదగ్గ
ఉత్తమోత్తమ దర్పణాలు
అన్ని విలువలకూ తర్పణాలు.

చిన్న, కృష్ణ వరప్రసాద్‌ల మధ్య సాగిన మాటలు, సన్నివేశాలు, సరదాగా వున్నా రాధ, కృష్ణ వరప్రసాద్‌ను ప్రేమించినట్టు నటించి ఆట పట్టించిన చిలిప చేష్టలు పడకటింటిలో రాధ పెంకె తనం శృంగార పరంగా, గిలిగింతలు పెట్టాయి. బాబూమోహన్, జయలలిత హాస్యం కొంత ఆనంద పరుస్తుంది.

జగపతి బాబు, బ్రహ్మచారి వ్రతంలోను, శృంగారంలోను, డాన్సుల్లోను, ఫైట్సుల్లోను మెరుగ్గా కనిపించాడు. సౌందర్య శృంగారం మనోరంజకంగా ఒలక పోసింది. జయసుధ, కోట శ్రీనివాస రావులు గొప్ప నటులు. వారి నటనకు తగ పాత్రలు వారికివ్వలేదు. ఉన్నంతలో తమ గొప్పను నిరూపించు కొన్నారు. అందరి కన్నా చిన్న అనే పిల్లాడు పాత్రలో కనిపించిన ఆడపిల్ల ఎంతో మిన్నగా నటించింది.

తనికెళ్ల భరణి మాటలు సరదాగా సాగాయి. వేటూరి, భువన చంద్ర పాటలు కోటి సంగీతంలో హాయిగా వినిపించాయి. సుధాకర్ రెడ్డి ఫోటోగ్రఫీ బాగుంది.

సినిమా

9 పేజీ కొరవ


తయారౌతోంది. శాస్త్ర వైజ్ఞానికులను లొంగదీసుకున్న రఫీదాగా సిల్క్‌స్మిత నటించబోతోంది. ఈ చిత్రం కూడా "బొంబాయి' చిత్రంలాగే సినిమారంగంలో ఒక్క ఊపు ఊపొచ్చు. ఇతర భాషలలో డబ్బింగ్ హక్కుల కోసం చాలా మంది పోటీలు పడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా తయారవుతున్న ఈ చిత్రానికి పలుచోట్ల నిరసన తెల్పబడుతుందన్న భయం నిర్మాతలలో ఏ కోశానా లేదు. రెండు మూడు కత్తిరింపులతో ఆమోదించడానికి రివైజింగ్ కమిటీ ఉండనే వుంది కదా? ఆ మొండి ధైర్యంతోనే స్పీడ్‌గా చిత్ర నిర్మాణం జరుగుతోంది!

"ఆడదొంగ"

విజశాంతి నాయికగా నటించే "ఆడదొంగ" చిత్రానికి 14 వ తేదిన ఎ.వి.ఎం. స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. రచన: పరుచూరి సోదరులు; సంగీతం: బప్పిలహరి; ఈ సినిమా స్కోప్ చిత్రం తమిళంలోనూ తయారౌతున్నది.

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

శ్రీ అఖిలాండేశ్వరి ఫిలిమ్స్ "రౌడీయముడు"; సాయిరాం ఆర్ట్ ప్రొడక్షన్స్ "రౌడీ మినిస్టర్"; ఎ.వి. ఆర్. ఫిలిమ్స్ "రకాసి"; బాలాజీ ఎంటర్ ప్రైజెస్ "గుండా రాజకీయం"; సాయిరాం ఆర్ట్ ప్రొడక్షన్స్ "హిట్‌లిస్ట్"; శ్రీ సాయిలక్ష్మి సినీ ఎంటర్ ప్రైజెస్ "వగలాడి"; శ్రీ సాయిరత్న ఇంటర్నేషనల్ "పెళ్లానికి పెళ్లాం"; విజయగణపతి మూవీస్ "కిడ్నాప్"; యువరత్న ఆర్ట్స్ "రాయలసీమ రక్తం"; అఖిలాండేశ్వరి ఫిలిమ్స్ "పోలీస్ ఎంక్వయిరీ"; ఎ.వి.ఆర్. ఫిలిమ్స్ "సాహసయాత్ర"; బాలాజీ ఎంటర్ ప్రైజెస్ "స్మగ్లర్స్"; సాయి సూర్య ఫిలిమ్స్ "డ్రగ్స్ అండ్ ఎయిడ్స్"; విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ "మొగుడా మజాకా?" నిశా మూవీస్ "తారానిక్ టౌన్"; సుచిత్ర కంబైన్స్ "దొంగమూవులు"; గాయత్రిమా ఫిలిమ్ క్రియేషన్స్ "కోటిపల్లి దాదా"; అఖిలా ఆర్ట్స్ "ఛాలెంజ్, ఎవరైతే నాకేటి?" ఎస్.వి.డి. ఆర్ట్స్ "నిను వీడని నీడను నేను"; నంది ఫైన్ మూవీ మేకర్స్ "శాసన కర్త"; స్పందనా ఆర్ట్ మూవీస్ "బ్లాక్ మార్కెట్"; వాయుపుత్ర క్రియేషన్స్ "అతిథి"; వర్మ క్రియేషన్స్ "చార్మినార్"; సన్‌రైజ్ ప్రొడక్షన్స్ "కాలేజ్ స్టూడెంట్"; సృజనా మూవీస్ "డియర్ బ్రదర్"; ఆర్.వి.మూవీస్ "మా దేవుడు ... మాస్టారు"; 21 సెంచరీ మూవీస్ "మంజరి"; నందిఫైన్ మూవీ మేకర్స్ "పసిడి కిరణం";



శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం

రంగనాయకులపేట, నెల్లూరు

పుష్పపల్లకీ మహోత్సవం

4.5.1995 తేది శనివారం శ్రీ భగవద్రామానుజులవారి అవతారోత్సవములలో భాగంగా బ్రహ్మాండమైన పుష్పపల్లకీ మహోత్సవం నిర్వహింప బడుతుంది. రమణీయంగా, వివిధ పుష్పాలతో అలంకరించిన బంగారు పల్లకిలో శ్రీ రంగనాథస్వామి వారికి వైభవంగా పురవీధులలో ఉత్సవం నిర్వహిస్తున్నాము.

ఉభయకర్తలు

శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి, ఎం.పి.

శ్రీ మాగుంట సుధాకర్‌రెడ్డి, శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

కార్యక్రమం

వేకువన 4 గంటలకు శ్రీ భగవద్రామానుజుల వారికి శ్వేత ఛత్రములతో పేట ఉత్సవం; 6 గంటలకు మంగళా శాసనోత్సవం; 7.30 గంటలకు శ్రీ స్వామి వారికి పినాకినీ నది నుండి అభిషేక తీర్థం తెచ్చుట; 8.30 గంటలకు అష్టోత్తర శత (108) కలశాభిషేకం; సాయంత్రం 6 గంటలకు శ్రీ జరుగుమల్లి వెంకయ్య అండ్ పార్టీ వారిచే ఆస్థాన బ్యాండు కచ్చేరి; 7 గంటలకు శ్రీ మోమిడి దేవరాజులు అండ్ పార్టీ వారిచే నాదస్వర కచ్చేరి; రాత్రి 9.30 గంటలకు పుష్ప పల్లకి మహోత్సవం ప్రారంభమై పురవీధులలో ఊరేగింపు జరుగును.

భక్తులు ఈ మహత్తర దైవ కార్యంలో విశేషంగా పాల్గొని దైవానుగ్రహం పొందాలని మనవి.

ధర్మకర్తల మండలి, కార్యనిర్వహణాధికారి

పై కార్యక్రమ పర్యవేక్షకులు : శ్రీ మాగుంట విజయకుమార్‌రెడ్డి

శుభశకునం

4 పేజీ కొరవ

నిబంధనల వుల్లంఘన్ని చూపిస్తూ; ఛైర్మన్ అనుమతించక పోతే రాజీనామా చేస్తానన్నారు. సంధానీ...కష్ట పరిగెల్సావు. పూరి రాజీనామా చేస్తే ఎలానని వివేక ఆయనకు నచ్చ చెప్పడంతో శాంతించారు.

మున్సిపల్ వాలవ తరగతి సిబ్బంది కొబ్బరి నూనె లేదా లక్షల 30 వేలు ఖర్చు పెట్టి వైద్యశాలల్లో మందులకు కేవలం 80 వేలు కేటాయించడం అన్యాయం అధ్యక్ష అని కౌన్సిలర్ కనకయ్య వాపాయ్యారు. కొబ్బరి నూనె బత్తెట్ కార్మికుల హక్కు అని ఛైర్మన్ ఆయనను సమాధాన పర్చారు. కోతులు, కుక్కలు పట్టేందుకు 50 వేలు కావాలంటున్నారు. అనలు వాటిని పట్టడం లేదని సిపిఎం సభ్యురు వున్నం బసవయ్య ఫిర్యాదు చేశారు. సిబ్బంది యూనిఫారంలకు 7 లక్షలు, పాదరక్షలకు లక్ష 50 వేలు ఖర్చు పెట్టినా వాటిని వారు ధరించడం లేదని చాట్ల నరసింహా రావు, ఊటుకూరు లక్ష్మయ్య పేర్కొన్నారు. యూనిఫారం ధరించని సిబ్బందికి జీతాలు వేయమని మునిసిపల్ కమిషనర్ రామసుబ్బారెడ్డి సమాధాన పరిచారు. దోమల నివారణ యంత్రం రిపేర్లకు లక్ష రూపాయలు ఖర్చు పెరుతుండగా అది అన్ని ప్రాంతాలకు రావడం లేదని కౌన్సిల్ వనజాక్షి ఫిర్యాదు చేసారు. మే నెల నుంచి పట్టణంలో ఒక పద్ధతి ప్రకారం రానిని నరుపుతానని ఛైర్మన్ సమాధాన పరిచారు. ఇళ్లలో వేసే లైట్లు ఏళ్ల తరబడి వస్తాయని మునిసిపాలిటీలో వేసిన లైట్లు ఏ విధంగా కాలిపోతున్నాయో విచారించాలని అందువల్ల ఐ.ఎస్.ఐ. మార్కు కలిగిన వాటినే కొనమని పలువురు సభ్యులు సూచించారు. మునిసిపల్ విద్యుత్ సామగ్రి దుర్వినియోగం కాకుండా సామగ్రి పై ఎన్.ఎం.సి. ముద్ర వేసేలా సంబంధిత కంపెనీలను కోరుతానని ఛైర్మన్ నచ్చ చెప్పారు.

విజయ మహల్ బ్రిడ్జిక సంబంధించిన అప్రోచ్ రోడ్డ విషయమై సిపిఎం సభ్యురు వున్నం బసవయ్య మాట్లాడుతూ ఇండియన్ రోడ్డ కాళ నియమాలకు వ్యతిరేకంగా రోడ్డను తక్కువ వెడల్పుతో నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి నెల వాటికి రోడ్డ నిర్మాణం పూర్తి చేస్తామన్న రోడ్డ అధికారులు మాట నిలబెట్టు కోలేదన్నారు. అక్టోబర్ 2 లోగా పూర్తి చేసి తానే ప్రారంభోత్సవం చేయిస్తానని వివేక త సందర్భంగా హామీ ఇచ్చారు. మైకులు తగినన్ని లేక పోవడం. అందెండా కాపీలు సరిగ్గా అచ్చు వేయక పోవడం సభ్యులు ఇక ముందు జరుగకుండా సరిదిద్దమని కోరారు. 15 మంది మహిళా కౌన్సిలర్లు తమకు ప్రత్యేకంగా ఒక గది కావాలని మిగతా కౌన్సిలర్ల మద్దతుతో ఛైర్మన్‌కు కోట లక్ష్మీకుమారి ద్వారా ఒక అభ్యర్థన ఇచ్చారు. అభ్యర్థనలని తనను సంతకం చేయించక పోవడం పట్ల వివేక బాధ పడుతూ వున్ను మీ నుంచి వేరు చేయవద్దని కోరారు. 1995 - 96 సంవత్సరానికి సవరించిన బత్తెట్ అంచనాలను కౌన్సిల్ ఆమోదించింది. బత్తెట్ ప్రారంభ నిల్వ 84, 16, 161 రూపాయలతో కలిపి మొత్తం ఆదాయం 12,98,60,072 రూపాయలుగా అధికారులు బత్తెట్ అంచనా రూపొందించారు. 96 మార్చి 31 తేదీ వాటికి ముగింపు నిల్వ 36, 78, 080 రూపాయలుగా పేర్కొన్నారు. సింహపురి బస్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు సైకోరుకు వెళ్లి మధ్యంతర వుత్తర్వులు పొంది 25 రూపాయల కొలాయి పన్ను చెల్లిస్తున్నా రన్నారు. అదే మాదిరి మిగతా ప్రజలు చెల్లించేలా ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కౌన్సిల్ తీర్మానించింది. సమావేశానికి ముందు వివేక సభ్యులందరికీ కార్యాలయంలోని వాటర్ ట్యాంకుల క్రింద విందు ఏర్పాటు చేసి కొసరి కొసరి మరీ వడ్డించారు. 30 వార్డు కౌన్సిలర్ చేవరాజులు, ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.

మిద్దె ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్ మూలపేట రాజాగారి విధి (వార్డ్ నెం. 24/473) లో గల వాటాలోని 20 అంకణాల మిద్దె కట్టుబడి (ముందు ప్రక్క వున్న మూడు కొట్లతో సహా), వెనుక మిద్దె 5 అంకణాల కట్టుబడి వరండాతో వున్న మరొక ఇల్లు (మొత్తం 48 అం.) గల రెండు ఇళ్లను అమ్మడం జరుగుతుంది. కావల్సిన వారు స్వయంగా వచ్చి సంప్రదించండి.

పి.హెచ్. పరోజనమ్మ
W/o. పి.హెచ్. కృష్ణారెడ్డి
M.C.P. To A.P. Police (Rtd)
రాజాగారి విధి - మూలపేట
(రావిచెట్టు వెనుక), నెల్లూరు - 3.

బహిరంగ వేలం తేదీ మార్పు

కొన్ని అనివార్యకారణముల వల్ల ఈ క్రింద వివరించిన ప్రకారం వేలము తేదీని మార్చడమైనది.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పాన్ బ్రోకర్స్
ప్రా: చెవుల సత్యనారాయణ
లైసెన్సు నెం. 26/84-85
11/866-1 సంతపేట, నెల్లూరు - 1.
వారి వద్ద 1985 వ సంవత్సరం జూలై; 1990 వ సంవత్సరం మార్చి, జూలై, 1992వ సంవత్సరం ఫిబ్రవరి, మే, జూన్, జూలై 1993వ సంవత్సరం జనవరి మరియు మే నెలలలో కుదువ వుంచి, విడిపించుకొనని, కాలపరిమితి దాటిన, అక్షన్ కాటలాగులో వివరించిన కుదువ సగలు 15.5.95 తేది ఉదయం 10 నుండి 1 గంట వరకు సై అడ్రసు నందు నాచే బహిరంగ వేలము ద్వారా విక్రయించ బడును.

బి. వెంకటేశ్వర్లు
జిల్లా వేలము దారు
(కుదువ వస్తువులు)
8/255, మిద్దిమేడ (గోపురం ప్రక్కన)
రంగనాయకులపేట, నెల్లూరు -1

పరిశోధనలతో తయారు చేయబడుతున్న
విజయ డీపి వక్కపొడి - స్పెషల్ వక్కపొడి
రుచి చూడండి! మళ్ళీ మళ్ళీ అడిగి కావాలంటారు.
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 23372

పశువుల మందులు
అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును
వివేకా మెడికల్స్
16/1295/3, పొగతోట
నెల్లూరు. ఫోన్: 27691

నిప్పో స్పెషల్



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాత్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ -జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. ధీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) Ltd